# ప్రజాశక్తి

మంగళవారం 23 జులై 2024 8 పేజీలు

గుంటూరు

పల్నాడు


# తీరిన సాగునీటి కొరత

## వర్షాలతో సేద్యానికి ఊపు - జలాశయాలకు పెరుగుతున్న వరద ప్రవాహం

**ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి**

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో ఖరీఫ్ సీజన్లో రైతులకు ఆశాజనకమైన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ప్రధానంగా సాగునీటి ఎద్దడి తాత్కాలికంగా తొలగిపోయింది. గుంటూరు జిల్లాలో ఇప్పటివరకు అవసరానికి మించి వర్షం కురవడం వల్ల సేద్యానికి మేలైంది. డెల్టాలో వరి నాట్లుకి రైతులు సిద్ధం అవుతున్నారు. అయితే వెద పద్ధతిలో సాగుచేసిన వారికి అధిక వర్షాలు వల్ల కొంత ఇబ్బంది ఏర్పడినా రైతులు తీసుకున్న ముందు జాగ్రత్త చర్యల వల్ల పైర్లు చాలాచోట్ల నిలదొక్కుకుంటున్నాయి. మెట్ట ప్రాంతంలో వేసిన పత్తి పైరు కూడా నిలదొక్కుకుంది.

గుంటూరు జిల్లాలో జులోలో 164 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా ఇప్పటి వరకూ 192.9 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. దాదాపు అన్ని మండలాల్లో అవసరానికి మించి 20 శాతం వరకు అదనంగా వర్షం కురిసింది. డెల్టాలో 60 వేల ఎకరాల్లో గత పద్ధతిలో వరి సాగవగా, మెట్ట ప్రాంతంలో 15 వేల ఎకరాల్లో పత్తి సాగు చేశారు. పల్నాడు జిల్లాలో వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో పైర్లకు లాభించింది. ప్రధానంగా పత్తి, మిర్చి సాగుకు అవకాశాలు మెరుగుపడ్డాయి. పల్నాడు జిల్లాలో జులైలో 147 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా ఇప్పటివరకు 13 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. రైతులు అత్యధికంగా దాదాపు లక్ష ఎకరాల్లో పతి సాగు చేశారు. అయితే వరి సాగుపై ఇంకా స్పష్టత రాలేదు. ఈ విషయంలో ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకోవాల్సి ఉందని అధికారులు చెబుతున్నారు. మిర్చి సాగుకూ

▶ 2లో

### ప్రకాశం బ్యారేజీకి వరద ఉధృతి

**ప్రజాశక్తి-తాడేపల్లి :** ప్రకాశం బ్యారేజీ వద్ద వరద ఉధృతి కొనసాగుతుంది. బ్యారేజీ వద్దకు పైనుంచి 11,459 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుంది. బ్యారేజీ 14 గేట్లు అడుగు మేర పైకి ఎత్తి 10,150 క్యూసెక్కులను ఎగువకు వదులుతున్నారు. కృష్ణా పశ్చిమ, తూర్పు డెల్టా, ఏలూరు, బందరు, రైవస్ కాల్వలకు 1300 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. బ్యారేజీ వద్ద ప్రస్తుత నీటిమట్టం 12 అడుగులు ఉన్నట్లు బ్యారేజీ ఎఇ దినేష్ తెలిపారు.

సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న రైతులు, నాయకులు

# నష్టపరిహారం కోసం ధర్నా

**ప్రజాశక్తి-తెనాలిరూరల్**

వర్షాల కారణంగా నష్టపోయిన రైతు, కౌలు రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని, ఎకరాకు రూ.10 వేలు నష్టపరిహారం ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు బాధిత రైతులు సంఘం ఆధ్వర్యంలో స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా చేశారు. సబ్ కలెక్టర్ ప్రఖర్ జైన్కు వినతిపత్రం అందించి, సమస్యను వివరించారు. ఈ సందర్భంగా రైతు జిల్లా ఉపాధ్యక్షులు ఎం.శివసాంబిరెడ్డి మాట్లాడుతూ పైరు దెబ్బతిన్న పొలాలను అధికారులు సత్వరమే పరిశీలించి బాధితులకు పరిహారం దక్కేలా చూడాలన్నారు. కాల్వల్లో పేరుకుపోయిన తూటాకు, గుర్రపుడెక్క తొలగించాలని డిమాండ్ చేశారు. పంట కాల్వల్లోకి మున్సిపాలిటీ మురుగు నీరు రాకుండా చూడాలన్నారు. నీటి పారుదల, వ్యవసాయ, రెవిన్యూ, మున్సిపల్ అధికారుల అలసత్వం కారణంగా రైతులకు ఇప్పుడు నష్టం వాటిల్లిందని విమర్శించారు. వ్యవసాయ శాఖ, ఆర్బికె కేంద్రాల సహకారంతో ముందుగా పంట నష్టాన్ని అంచనా వేయాలన్నారు. పంట పెట్టుబడులకు కావాల్సిన ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, గ్రామసభలు ద్వారా రైతులకు సమాచారం అందించాలని కోరారు.

ఇదిలా ఉండగా గత రబీలో నష్టపోయిన జొన్న రైతులకు నష్టపరిహారం ఇప్పటి వరకూ ఇవ్వలేదని తేలప్రోలు మాజీ సర్పంచ్ వేజెండ్ల రోశయ్య ఆవేదన వ్యక్తం చేశారు.

▶ 2లో

# లేళ్ల అప్పిరెడ్డికి అందలం

## మండలిలో ప్రతిపక్ష నేతగా ఎంపిక

**ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి**

శాసనమండలిలో ప్రతిపక్ష నాయకుడిగా గుంటూరు జిల్లాకు చెందిన ఎమ్మెల్సీ ఎల్.అప్పిరెడ్డిని ఎంపిక చేస్తూ వైసిపి అధిష్టానం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు మండలి ఛైర్మన్ కొయ్యే మోషన్రాజుకు వైసిపి అధినేత వైఎస్ జగన్, వైసిపి సభ్యులు లేఖ రాయడంతో మండలి ఛైర్మన్ అప్పిరెడ్డిని ప్రతిపక్ష నేతగా గుర్తించి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

ప్రస్తుతం వైసిపికి శాసన సభలో కంటే శాసన మండలిలో ఎక్కువ బలం ఉండటంతో

అప్పిరెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

చురుగ్గా పని చేసే నాయకుడ్ని ఎంపిక చేయాలని వైసిపి అధినేత జగన్ నిర్ణయించారు. ఇప్పటికే అప్పిరెడ్డిని టిడిపి రాజకీయంగా టార్గెట్ చేసింది.

▶ 2లో

## మా పొలాలు అందుకే మునిగాయి..

తెనాలి సబ్ కలెక్టర్ ఎదుట రైతుల ఆవేదన

# యానిమేటర్లపై వేధింపులు, తొలగింపులు ఆపాలి

## గుంటూరు, పల్నాడు కలెక్టరేట్ల ఎదుట నిరసన - వినతులు

**ప్రజాశక్తి - గుంటూరు, పల్నాడు జిల్లా**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అంగన్వాడీలు, ఆశ వర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు, యానిమేటర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఆర్పిలపై వేధింపులు ఎక్కువయ్యాయని, వేధింపులు ఆపకపోతే పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని సిఐటియు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయ నాయక్ హెచ్చరించారు. యానిమేటర్లపై రాజకీయ వేధింపులు, బలవంతపు తొలగింపులు ఆపాలని కోరుతూ వెలుగు యానిమేటర్స్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో గుంటూరు, పల్నాడు జిల్లాల్లో గ్రీవెన్స్లో అర్జీ అందజేశారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా యానిమేటర్లు మాట్లాడుతూ గ్రామాల్లో స్వయం సహాయక గ్రూపులను ఆర్థికంగా బలోపేతం చేయటానికి యానిమేటర్లు 20 ఏళ్లుగా చాలీచాలని జీతాలతో కేవలం రూ.8 వేలతో విధి నిర్వహణ చేస్తున్నామని, ఏ పార్టీ అధికారంలో ఉన్నా ప్రభుత్వ సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా ప్రజలకు చేరువ చేస్తున్నామని అన్నారు. అలాంటి తమపై రాజకీయ ముద్రలు వేసి తొలగించటం సరికాదన్నారు. గుంటూరు జిల్లా ఫిరంగిపురం, తాడికొండ, మేడికొండూరు, తుళ్లూరు, పెదనందిపాడు మండలాల్లో యానిమేటర్లకు సమాచారం కూడా లేకుండా తొలగిస్తున్నారన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే తమ సమస్యలు పరిష్కారం అవుతాయని భావించామని, కానీ ఇప్పుడు తమపై రాజకీయ ముద్రలు వేసి, మమ్మల్ని అకస్మాత్తుగా ఏ కారణం లేకుండా తీసివేస్తామని, తీసివేసే వారి లిస్టులు మా చేతిలో ఉన్నాయని ప్రతి నిత్యం బెదిరిస్తు మానసికంగా ఇబ్బందులు పెడుతున్నారని

▶ 2లో

గుటూరు, నరసరావుపేటలో కలెక్టరేట్ల ఎదుట నిరసన తెలుపుతున్న యానిమేటర్లు

వైద్యశిబిరంలో పాల్గొన్న వైద్యులతో విద్యార్థులు

## సెయింట్ ఆన్స్ నర్సింగ్ కాలేజీలో ఉచిత వైద్య శిబిరం

**ప్రజాశక్తి-గుంటూరు**

గుంటూరు రూరల్ మండలం, చౌడవరంలోని సెయింట్ ఆన్స్ బిఎస్సీ నర్సింగ్ కాలే/షలో సోమవారం ఉచిత దంత, నేత్ర పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులకు పరీక్షలు చేసి, ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ లీనా, చీఫ్ డాక్టర్లు డాక్టర్ తోట హను, డాక్టర్ అంజుమ్, ఆపిల్ దంత వైద్యశాల డాక్టర్ రామలింగారెడ్డి, మ్యాక్స్ విజన్ కంటి ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## తీరిన సాగునీటి కొరత

(మొదటి పేజీ తరువాయి)

రైతులు సన్నద్ధమవుతున్నారు. మహారాష్ట్ర కర్ణాటకలో కలిసిన భారీ వర్షాలతో కష్ణా జలాశయాలకు భారీగా వరద నీరు వస్తోంది. ప్రస్తుతం శ్రీశైలానికి భారీగా వరద నీరు రావడం వల్ల ఈ నెలాఖరుకల్లా నాగార్జునసాగర్ కూడా వరద ప్రవాహం రావడం ప్రారంభమవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. దీంతో మిర్చి రైతుల్లో ఆశలు చిగురించాయి. సాగర్ జలాశయంలో నీరు పుష్కలంగా ఉంటే మిర్చి పైరుకు మూడు తడులు ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. గతేడాది సాగర్ జలాశయానికి ఎగువ నుంచి నీరు రాకపోవడంతో రైతులు ఇబ్బంది పడ్డారు. మిర్చి దిగుబడి కూడా గణనీయంగా తగ్గింది. ఈ ఏడాది జులై చివరి నాటికి సాగర్ జలాశయానికి నీరు వస్తుండటంతో ఈ ఏడాది రైతులు మిర్చి సాగుకు ఉత్సాహంగా ఉన్నారు. మరోవైపు నాగార్జున సాగర్ ఆయకట్టు పరిధిలో వరి సాగుపై ఆగస్టు రెండో వారంలో నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని అధికార వర్గాలు తెలిపాయి.

## యానిమేటర్లపై వేధింపులు, తొలగింపులు ఆపాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆవేదనకు గురయ్యారు. వేధింపులు, అక్రమ తొలగింపులు ఆపాలని, అకారణంగా తొలగించిన వారిని తిరిగి విధులలోకి తీసుకోవాలని కోరారు. గత ప్రభుత్వం మాదిరి కక్షపూరిత రాజకీయాలు చేయబోమని ఒకవైపు సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ చెబుతున్నా క్షేత్రస్థాయిలో స్కీమ్ వర్కర్లు, చిరుద్యోగులపై రాజకీయ వేధింపులు దారుణంగా ఉన్నాయని వాపోయారు. కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ ఉద్యోగులను, స్కీం వర్కర్లు ఏదైనా తప్పు చేస్తే విచారణ జరిపి తొలగించాలే గాని రాజకీయపరంగా తొలగించడానికి వీలులేదని, ఇప్పటికైనా ఎమ్మెల్యేలు, మంత్రులు స్పందించి వేధింపులను నియంత్రించాలని కోరారు. నరసరావుపేట ధర్నాలో సిఐటియు పల్నాడు జిల్లా అధ్యక్షులు కె.హనుమంతరెడ్డి, ఉపాధ్యక్షులు జి.మల్లేశ్వరి, యానిమేటర్లు రామారావు, రమణ, గంగాయమ్మ పాల్గొన్నారు. గుంటూరులో వినతిపత్రం ఇచ్చిన వారిలో యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు డి.లక్ష్మీనారాయణ, పద్మ, దెబోరా, శారద, విజయలక్ష్మి, తదితరులున్నారు.

## లేళ్ల అప్పిరెడ్డికి అందలం

(మొదటి పేజీ తరువాయి)

2021లో టిడిపి కార్యాలయంపై వైసిపి నేతల దాడి కేసులో ఇటీవల అప్పిరెడ్డిపై కూడా కేసు నమోదైంది. దీంతో అప్పిరెడ్డి హైకోర్టు నుంచి ముందస్తు బెయిలు పొందారు. ఇకమీదట ప్రతి పక్షనేతను అరెస్ట్ చేయాలంటే గవర్నర్ అనుమతి పొందాల్సి ఉంటుంది. అందుకే అప్పిరెడ్డికి ప్రాధాన్యమిచ్చినట్లు తెలుస్తోంది. అంతేకాకుండా ఐదేళ్లుగా జగన్‌కు నమ్మకస్తుడిగా అప్పిరెడ్డి ఉన్నారు. వైసిపి అధికారంలో ఉండగా అప్పిరెడ్డికి పలు కీలక బాధ్యతలు అప్పగించారు. పార్టీ ప్రధాన కార్యదర్శిగా, మండలిలో విప్ పదవి కేటాయించారు. ఉమ్మడి జిల్లాలో అప్పిరెడ్డికి అన్ని నియోజకవర్గాల్లో అనుచర గణం ఉంది. దాదాపు అన్ని రాజకీయ పార్టీలతో మంచి సంభందాలున్నాయి. దీంతో అప్పిరెడ్డి ద్వారా ఇతర పార్టీలకు చెందిన నాయకులని కొంత వరకూ తమకు అనుకూలంగా మలుచుకునేందుకు అవకాశం ఉంటుందని జగన్ ఎత్తుగడ వేశారని వైసిపి వర్గాల్లో వినిపిస్తోంది.

# 15 నుండి మెగా ప్లాంటేషన్‌కు కార్యాచరణ : గుంటూరు కలెక్టర్

**ప్రజాశక్తి-గుంటూరు**

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ నాగలక్ష్మి

జిల్లాలో పచ్చదనాన్ని పెంచి వాతావరణ సమతౌల్యం సాధించేందుకు 50 లక్షల మొక్కలతో మెగా ప్లాంటేషన్ చేపట్టేందుకు లైన్ డిపార్ట్మెంట్ అధికారులు సమన్వయంతో కార్యాచరణ రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఆదేశించారు. జిల్లాలో పచ్చదనాన్ని పెంచే క్రమంలో మెగా ప్లాంటేషన్ చేపట్టేందుకు వివిధ శాఖల అధికారులతో కలెక్టరేట్‌లో సోమవారం సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పచ్చదనాన్ని పెంచేందుకు జిల్లాల్లో మొక్కలు నాటేందుకు ' ఏక్ పేడ్ మాకేనామ్' కార్యక్రమం చేపట్టేందుకు ఆదేశాలు జారీచేసిందన్నారు. ఆగస్టు 15 నుండి ప్రారంభించి కార్తీక వన సమారాధన నాటికి పూర్తయ్యేలా జిల్లా స్థాయి నుండి గ్రామస్థాయి వరకు ప్రణాళికను రూపొందించాలన్నారు. స్కూళ్లు, ప్రభుత్వ కార్యాలయాలు , పారిశ్రామికవాడలు, హాస్టళ్లు, ప్రభుత్వ ఆసుపత్రుల పరిసరాల్లో, రోడ్ల ఇరుపక్కల ప్రాంతాల్లో విరివిగా మొక్కలు నాటాల్సి వుందన్నారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు లక్ష్మీకుమారి, గంగరాజు, డిఆర్ఓ పి.రోజా , ఆర్డిఓ పి.శ్రీకర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు తీసుకోవాలి

జిల్లాలో కీటక జనిత, కలుషిత నీటికారక వ్యాధులు, సీజనల్ వ్యాధులు నివారణ, వ్యాప్తిని అరికట్టేందుకు వైద్యారోగ్య, పంచాయతీ, మున్సిపల్ అధికారులు సమన్వయంతో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ అదేశించారు. సోమవారం కలెక్టరేట్ నుండి మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఒలు, ఎంఇఒలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. కీటక జనిత వ్యాధులు వ్యాప్తిచెందకుండా పారిశుధ్య కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించాలన్నారు. డెంగీ కారక దోమలు ఎక్కువగా తాజా నీటిలో పెరుగుతాయని, ఖాళీ ప్రదేశాల్లో, కాల్వల్లో నీరు నిల్వ లేకుండా చూడాలని చెప్పారు. యాంటీలార్వా కార్యక్రమాలు పకడ్బందీగా చేపట్టాలన్నారు. తరచూ వ్యాధులు వచ్చే ప్రాంతాలపై ఎంపిడిఒలు, మున్సిపల్ కమిషనర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అక్కడి పరిస్థితులను మెరుగుపరచాలన్నారు. ఉపాధి హామీ ద్వారా మొక్కలు నాటటం, సుమోటో ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్లు మంజూరు, మధ్యాహ్న భోజనం, తదితర అంశాలపై సమీక్షించారు. సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు లక్ష్మీకుమారి, గంగరాజు, సిపిఒ శేషశ్రీ, డిఎంహెచ్ఒ డాక్టర్ విజయలక్ష్మి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మా పొలాలు అందుకే మునిగాయి..

## తెనాలి సబ్ కలెక్టర్ ఎదుట రైతుల ఆవేదన

**ప్రజాశక్తి - తెనాలి**

వర్షాలకు పొలాలు ముంపునకు గురైన నేపథ్యంలో మండలంలోని చినరావూరు మురుగు కాల్వ, పెదరావూరు పెరవలి కాల్వ, జంపని కాల్వ, బుర్రిపాలెం కాల్వ, వంట కాల్వలను సబ్ కలెక్టర్ ప్రఖర్ జైన్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు పలు సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు. పంట కాల్వల పూడికతీతలో అధికారులు తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించారని, అందుకే పొలాలు ముంపు బారిన పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా దుగ్గిరాల సబ్ డివిజన్ పరిధిలో ఇరిగేషన్ డిఈపై రైతులు విమర్శలు గుప్పించారు. రైతు సంఘం నాయకులు పర్యటనలోనూ ఇదే అధికారిపై రైతులు ఫిర్యాదు చేయటం గమనార్హం. పైగా సబ్ కలెక్టర్ పర్యటన అధికారికంగా ముందుగా ప్రకటించినా డిఈతో పాటు ఎఇ ఉషారాణి గైర్హాజరు కావటం చర్చనీయాంశమైంది. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ఇరిగేషన్, డ్రెయినేజీ అధికారులు వారం రోజుల్లోపు పంటకాల్వల్లోని ఉన్న తూటికాడ, గుర్రపుడెక్క తొలగించాలని ఆదేశించారు. అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసరెడ్డి, మండల వ్యవసాయ అధికారి ప్రేమ్‌సాగర్, డ్రెయినేజీ, ఇరిగేషన్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

సబ్‌కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న రైతులు, నాయకులు

## నష్టపరిహారం కోసం ధర్నా

(మొదటి పేజీ తరువాయి)

రైతు సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగినా పట్టించుకోవడం లేదని తేలప్రోలు రైతు పఠాన్ మహబూబ్ ఖాన్ చెప్పారు. వడ్డీలకు తెచ్చి పొలాలపై పెట్టుబడి పెడుతున్నామని, ప్రభుత్వం కనికరించకపోతే రైతులకు ఆత్మహత్యలే శరణ్యమని పలువురు రైతులు వాపోయారు. కార్యక్రమంలో రైతులు వి.సుమంత్, ఆర్.మహేశ్వరరావు, షేక్ మస్తాన్, వి.నాగేశ్వరరావు, మేకల సురేష్, వి.ఏడుకొండలు, రత్నరాజి, ఎ.ప్రసాదరావు, ఎన్.పాపారావు, పి.గోపి, కె.సుధాకర్ పాల్గొన్నారు.

## ఆర్కిటెక్చర్ విద్యార్థి పరిశోధన పత్రానికి అవార్డు

**ప్రజాశక్తి - ఎఎన్‌యు :** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఆర్కిటెక్చర్ కోర్స్ చదువుతున్న బిపిఎస్ గణేష్‌కు ఉత్తమ పరిశోధన పత్ర పురస్కారం లభించింది. ఈనెల 20, 21 తేదీల్లో విజయవాడలో జరిగిన జాతీయ వాస్తు శిల్పుల సదస్సులో పాల్గొన్న గణేష్ తన ప్రతిభతో అవార్డు పొందారు. తన పాఠ్యాంశంలో భాగంగా ఆయన రూపొందించిన ఆటోమొబైల్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌కు ఈ అవార్డు లభించిందని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఇ.శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఆటోమొబైల్ సర్వీసింగ్ సెంటర్లలో లభించే వివిధ సేవలను ఒకేచోట లభించేలా డిజైన్ రూపొందించినట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా వచ్చిన నమూనాల్లో ఉత్తమ నమూనాగా గణేష్‌కు అవార్డు దక్కినట్లు తెలిపారు. ఈ పరిశోధనకు పర్యవేక్షకులుగా అధ్యాపకులు పార్థసారథి వ్యవహరించారు. గణేష్‌ను ఇన్‌ఛార్జి వీసీ కె.గంగాధర్‌రావు, రిజిస్ట్రార్ సంధ్య కోల్, కళాశాల కో-ఆర్డినేటర్ నిరూపమా అభినందించారు.

## తాగునీటి సమస్యను వారంలో పరిష్కరించాలి : ఎమ్మెల్యే మాధవి

**ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి**

గుంటూరు పశ్చిమ నియోజకవర్గం 42వ డివిజన్లోని నవభారత్ నగర్ నాలుగో లైన్‌లో, వికాస్ నగర్ ఒకటో లైన్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే గళ్లా మాధవి సోమవారం ప్రారంభించారు. నవభారత్ నగర్ ఒకటో లైన్ 2వ అడ్డ రోడ్డులో రూ.22 లక్షలతో సిసి రోడ్లకు స్థానిక కార్పొరేటర్ వేములపల్లి శ్రీరాంప్రసాద్ (బుజ్జి)తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నవభారత్ నగర్‌లో తాగునీటి సమస్యను వారం రోజుల్లో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా నియోజకవర్గం మొత్తం రోడ్లు, డ్రెయిన్లు బాగు చేయటానికి అవసరమైన నిధుల అంచనాలను సిద్ధం చేయాలని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు కె.శ్రీనివాసరావు, కిరణ్‌కుమార్‌రెడ్డి, రాధాకృష్ణ, శ్రీనివాస్, బోసు, తిలక్, పున్నయ్య చౌదరి, బంగారు బాబు, నాగభూషణం పాల్గొన్నారు.

## కౌల్దార్లకు గుర్తింపు కార్డులపై ప్రచారం

**ప్రజాశక్తి-ప్రత్తిపాడు :** కౌలురైతులకు గుర్తింపు కార్డులు, వాటి ఉపయోగాలపై దళిత బహుజన రిసోర్స్ సెంటర్ (డిబిఆర్‌సి) ఆధ్వర్యంలో మండలంలో సోమవారం ఆటో ప్రచారం నిర్వహించారు. తూర్పుపాలెం, కొండేపాడు, కోయవారిపాలెం, ప్రత్తిపాడులో జరిగిన ప్రచారంలో డిబిఆర్‌సి రీజినల్ కో-ఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప, ప్రత్తిపాడు ఏరియా కో-ఆర్డినేటర్ కూరపాటి నిర్మల మాట్లాడారు. కౌలురైతులకు గుర్తింపు కార్డుల కోసం ప్రభుత్వం నిర్వహించే సదస్సులో కౌల్దార్లంతా పాల్గొని దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. కౌల్దార్లకు కార్డుల వల్ల భూ యజమానులకు నష్టమేమీ ఉండదని, వారికి సహకరించాలని కోరారు.

## జగన్‌ను కలిసిన మేయర్

**ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి**

గుంటూరు నగర మేయర్ మనోహర్ నాయుడు సోమవారం తాడేపల్లిలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డితో సమావేశం అయ్యారు. గుంటూరు కార్పొరేషన్ లో ఇటీవల నెలకొన్న పరిణామాలను ఆయన జగన్ వివరించారు. సమావేశం పెట్టాలని అధికారులకు సూచించిన పట్టించుకోలేదని తెలిపారు. పలువురు వైసీపీ కార్పొరేటర్లను తెలుగుదేశం లోకి తీసుకు వెళ్లే ప్రయత్నాలు చేస్తున్నారని కావటి జగన్ దష్టికి తీసుకు వచ్చారు.

## రాకపోకలకు ఇబ్బందిగా సీసీ రోడ్డు

**ప్రజాశక్తి-మంగళగిరి**

స్థానిక శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయానికి వెళ్లే దారిలో కొత్తపేట వెళ్లేందుకు మలుపు వద్ద ఎత్తుగా సిసి రోడ్డు ఉండటం వలన వాహనదారులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. సీసీ రోడ్డు ఎత్తుగా ఉండటం అక్కడే దేవస్థానం వారు రోడ్డుపై ఏర్పాటు చేసిన ఐరన్ రాడ్లు అడ్డంగా ఉండటం, అక్కడే కొత్తపేట వెళ్లేందుకు మలుపు రోడ్డు ఎత్తుగా ఉండటం వల్ల ప్రత్యేకించి ద్విచక్ర వాహనదారులు కిందపడి గాయాల పాలవుతున్నారు. ఇక్కడే స్పీడ్ బ్రేకర్లు ఉండటం వాహనాలు వెళ్లేందుకు ఇబ్బందిగా ఉంది. దేవాలయానికి వెళ్లే దారిలోని ఇనుపరాడ్‌లను తొలగించి, ఎత్తులో ఉన్న సిసి రోడ్డుకు సమానంగా రోడ్డు కూడా అదే ఎత్తులో వేయాలని వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## కందిపప్పు విక్రయ కేంద్రం ప్రారంభం

**ప్రజాశక్తి-కొల్లిపర**

రేషన్ దుకాణాల ద్వారా కిలో కందిపప్పును రూ.160కు ప్రభుత్వం అందిస్తుందని తహశీల్దార్ శ్రీనివాసులు అన్నారు. మేరకు స్థానిక రేషన్ దుకాణంలో విక్రయ కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. జనసేన నాయకులు ఎర్రు వెంకయ్య నాయుడు, బి.వేణుగోపాల్‌రెడ్డి, బి.కిషోర్‌రెడ్డి, టిడిపి నాయకులు జి.గోవర్ధన్‌రెడ్డి, పౌరసరఫరాల శాఖ డిటి మూర్తి పాల్గొన్నారు.

## గుడిపూడిలో చోరీ

**ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్**

ఇంటి తాళాలు పగులకొట్టి ఇంటిలో ఉన్న బంగారు ఆభరణాలు వెండి వస్తువులు నగదు దుండగులు అపహరించుకుపోయారు. సత్తెనపల్లి మండలం గుడిపూడి కి చెందిన తూమాటి రోశయ్య ఈ నెల 19న కాకి నాడలో ఉంటున్న తన కుమార్తెను చూసేందుకు వెళ్ళారు. సోమవారం మధ్యాహ్నం తిరిగి వచ్చి చూసేసరికి ఇంటి తాళాలు పగుల గొట్టి ఉండటం బీరువా తెరిచి వుండటం గమనించిన రోశయ్య దొంగతనం జరిగిందని నిర్ధారించుకుని రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. 32 గ్రాములు బంగారు ఆభరణాలు 60 గ్రాముల వెండి వస్తువులు 5వేలు నగదును గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుకు పోయారుని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ద్విచక్ర వాహనం జారిపడి ఒకరు మృతి

**ప్రజాశక్తి-ప్రత్తిపాడు**

ద్విచక్ర వాహనం జారిపడిపోవడంతో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన ప్రతిపాడు మండలంలో చోటు చేసుకుంది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం యడ్లపాడు మండలంలోని ఉన్నవకి చెందిన చట్టు శివరామకృష్ణ(36) యనమదల గ్రామ పరిధిలోని హైవే పక్కన గల పెట్రోల్ బంక్‌లో పంప్ బాయ్ గా పని చేస్తున్నాడు. ఈ నెల18న డ్యూటీ ముగించుకొని తన ద్విచక్ర వాహనంపై తిరిగి ఇంటికి బయలుదేరగా మధ్యాహ్నం సుమారు 12:30 గంటల సమయంలో వర్షం కురవడంతో అతని ద్విచక్రవాహనం రోడ్డుపై జారిపడడంతో కిందపడ్డాడు. అప్పటి నుండి గుంటూరులోని ఓ ప్రైవేటు హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న శివరామకృష్ణ, సోమవారం ఉదయం 7:30 గంటల సమయంలో మృతి చెందాడు. మృతుడి భార్య చట్టు దుర్గా చందన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ప్రత్తిపాడు హెడ్‌కానిస్టేబుల్ బ్రహ్మ నాయుడు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

**ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి**

పెదకాకాని మండలం ఉప్పలపాడు అడ్డరోడ్డు దగ్గర సోమవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మతి చెందాడు. రోడ్డు దాటుతుండగా లారీ ఢీకొనడంతో ప్రమాదంలో నక్క గోపాలకృష్ణ (35) పై నుండి లారీ వెళ్ళడంతో ఘటనా స్థలంలోనే మృతి చెందాడు. మృతదేహాన్ని గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి శవగారానికి తరలించారు. పెదకాకాని పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## జూదరుల అరెస్ట్

**ప్రజాశక్తి-పెదకూరపాడు:** ఖమ్మంపాడు గ్రామంలో ఏడుగురు పేకాట రాయుళ్ళ ను అరెస్టు చేసి నట్లు ఎస్ఐ వెంకట్రావు తెలిపారు. వారి వద్ద నుండి రూ.81, 525 నగదు సీజ్ చేసినట్లు వివరించారు. వీరిని కోర్టులో హాజరు పరచనున్నట్లు తెలిపారు.

**ప్రజాశక్తి-నాదెండ్ల:** లింగారావు పాలెం గ్రామానికి వెళ్ళు దారిలోని గ్రానైట్ క్వారీ దగ్గర సోమవారం కోతముక్క (పేకాట) ఆడుతున్న నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. రూ. 960 నగదు వారిని స్వాధీ నం చేసుకున్నట్లు నాదెండ్ల ఎస్సై బలరాం రెడ్డి తెలిపారు.

## విధులను బహిష్కరించిన న్యాయవాదులు

**ప్రజాశక్తి-సత్తెనపల్లి టౌన్ :** సర్టిఫికెట్ అఫ్ ప్రాక్టీస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం న్యాయవాదులు తమ విధులను బహిష్కరించారు..సర్టిఫికెట్ ఆఫ్ ప్రాక్టీస్ విధానంపై బార్ కౌన్సిల్ తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ తాము విధులను బహిష్కరించినట్లు బార్ అసో సియేషన్ అధ్యక్షులు కంబాల అనీల్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాదులు సయ్యద్ అబ్దుల్ రహీం, డి శ్రీనివాస్ జె విజయ్ కుమార్ , కె వీరభాస్కర్ రెడ్డి , పి రవి ,ఆర్ నరసింహారావు ,జూపల్లి శేషయ్య , బి ఎల్ కోటేశ్వరరావు , సిహెచ్ బాలకోటయ్య , బయ్యారపు నరసింహారావు , బి శ్రీనివాసరావు, వి పాపారావు ,జి సురేష్ ,రాజా విజయ్ భరత్ , కృష్ణారెడ్డి , ఫాజునుల్లా , టి హరినాథ్ , పిల్లి సుధీర్ బాబు, బత్తుల ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థినికి ల్యాప్‌టాప్ అందజేత

**ప్రజాశక్తి- అచ్చంపేట :** స్నేహహస్తాలు ఫౌండేషన్ ఆధ్వర్యంలో పెదనంది పాడు మండ లం, పాలపర్రుకి చెందిన విద్యార్థిని కట్టా హర్షిత కు సోమవారం సంస్థ ప్రతినిధి మామిళ్ళపల్లి విజయలక్ష్మి ల్యాప్ టాప్ ను అందజేశారు. ఆమె మాట్లాడుతూ హర్షిత ఐఐటి ముంబైలో ఫస్ట్ ఇయర్ చదువుతోందని, మొన్న జరిగిన జేఈఈ మెయిన్స్‌లో ఈడ బ్ల్యూఎస్‌లో 50వ ర్యాంక్ సాధించినట్లు చెప్పారు. తన చదువు నిమిత్తం ల్యాప్‌టాప్‌ను అందజేసినట్లు చెప్పారు.

### మిర్చి నిల్వలు

| | | బ్యాగులు |
|---|---|---|
| మిర్చి దిగుమతి | : | 39,466 |
| మిర్చి ఎగుమతి | : | 36,561 |
| మిర్చి నిల్వ | : | 16,540 |

### మిర్చి ధరలు

| | రూపాయలలో |
|---|---|
| 334 | 8,000 - 17,000 |
| నెం.5 | 9,000 - 14,500 |
| 273 | 11,000 - 15,000 |
| 341 | 9,000 - 15,000 |
| **నాన్ ఎసి** | |
| తేజ | 8,000 - 18,500 |
| బడిగి | 8,000 - 15,000 |
| దేవనూరు డీలక్స్ | 10,000 - 11,000 |
| తాలుకాయలు | 5,000 - 12,500 |
| **ఎసి** | |
| 334 | 8,500 -14,500 |
| నెం.5 | 9,000 -12,000 |
| 341 | 8,500 - 16,500 |
| తేజ | 9,000 - 18,000 |
| బడిగి | 9,000 - 13,000 |
| దేవనూరు డీలక్స్ | 10,000 - 12,000 |
| తాలుకాయలు | 5,700 - 12,000 |

### బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా పల్నాడుజిల్లా, సత్తెనపల్లి మండలం, ఫణిదం గ్రామ కాపురస్తురాలు మోర్తల శీతారామిరెడ్డి గారి భార్య మోర్తల కృష్ణకుమారి ది. 07-05-2001వ తేదీన దఖలు దస్తావేజు నెం. 1190/2001 సత్తెనపల్లి సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో రిజిష్టరు జరిగిన రీత్యా, ఫణిదం గ్రామ సర్వే నెం. 90లో య. 1-05 సెంట్లు భూమి నా క్లయింటుకు రాబడిన దస్తావేజును నా క్లయింటు ది. 20-7-2024వ తేదీన ఫణిదం గ్రామం నుండి సత్తెనపల్లికి ఆర్‌టిసి బస్సులో వచ్చుచుండగా మార్గమధ్యలో అవి పోయినవి. ఎంత వెదికిననూ కనిపించలేదు. కావున పై తెలిపిన దస్తావేజును ఎవరికైనా దొరికినచో మాకు ఫోన్ ద్వారా తెలియజేసినచో తగిన బహుమతి ఇవ్వబడును.

ఫోన్ నెం. 80965 92085, 9573959290

ఎ.వి.కృష్ణారెడ్డి, బి.ఎ, ఎల్ఎల్‌బి.,
అడ్వకేట్ అండ్ నోటరీ,
సత్తెనపల్లి.

### IN THE COURT OF THE PRL. CIVIL JUDGE (JUNIOR DIVISION) NARASARAOPET
### E.P. NO. 152/2021 IN O.S. 8/2020

Kotha Balaji Rao .... DHR/ Plaintiff

and

Vasavi Fertilizers rep. by its Prop. Kanamarlapudi Chandra Sekhar and another ..... JDRs/ Defendants

**To,**

**JDR1)** M/s Vasavi Fertilizers rep. by its Sale Proprietor Kanamarlapudi Chandra Sekhar, S/o Krishna Murthy, D.No. 1-10-12, Near Anjaneya swamy Temple, Burnpet, Narasaraopet.

**JDR2)** Kanamarlapudi Chandra Sekhar, S/o Krishna Murthy, D.No. 1-10-12, Near Anjaneya swamy Temple, Burnpet, Narasaraopet.

పై నెంబరు ఇ.పి.లో మీకు ఎన్నిసార్లు కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం ఇ.పి. నోటీసులు పంపించినను మీకు ఈ ఇ.పి,. వ్యవహారం తెలిసి కూడా సదరు ఇ.పి. నోటీసులు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. కనుక ఈ పేపరు పబ్లికేషన్ ద్వారా మీకు తెలియజేయటమైనది. సదరు పై కోర్టువారి ఎదుట ది. 12-8-2024 తేదీన ఉదయం 10-30 గం.లకు స్వయంగా మీరుగాని మీ ప్లీడరుగారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

**వాయిదాతేది : 12-8-2024**

నరసరావుపేట
ది.22-7-2024

**ఎన్.లక్ష్మీనారాయణ,
అడ్వకేట్ ఫర్ డిహెచ్‌ఆర్,
నరసరావుపేట.**

### మహారాజశ్రీ చిలకలూరిపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
### ఓ.యస్. నెం. 231/2017

బిట్వీన్ :

నల్లమోతు అశోక్‌బాబు వగైరాలు ... ప్లెయింటిఫ్

వర్సెస్

నల్లమోతు వెంకటేశ్వర్లు (డైడ్) మరియు వగైరాలు .... డిఫెండెంట్స్

**టు,**

**డి7)** నల్లమోతు జయరావు, తండ్రి : లేట్ వెంకటేశ్వర్లు, నివాసం : నాదెండ్ల గ్రామం మరియు మండలం, పల్నాడుజిల్లా.

**డి10)** నల్లమోతు లక్ష్మి, తండ్రి : లేట్ వెంకటేశ్వర్లు, నివాసం : నాదెండ్ల గ్రామం మరియు మండలం, పల్నాడుజిల్లా.

పై నెంబరు గల దావాలో మీరు 7 మరియు 10 నెంబర్ల ప్రతివాదులై వున్నారు. మీకు శ్రీ కోర్టువారు ఎన్ని పర్యాయములు సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. దరిమిలా శ్రీ కోర్టువారు మీకు పేపరు నోటీసు నిమిత్తమై ఆర్డరు వేసినారు. కావున సదరు దావా ది. 09-08-2024వ తేదీకి మీరు నోటీసు నిమిత్తమై వాయిదా వేసియున్నారు. మీరు సదరు తేదీ 09-08-2024న ఉదయం 10 గం.లకు శ్రీ కోర్టువారి ఎదుట హాజరై మీ వాదనలు ఏమైనా వుంటే శ్రీ కోర్టువారికి తెలియజేసుకో గలరు. అలా చేయని యెడల సదరు పై దావాను మీ పరోక్షమున శ్రీ కోర్టువారు తీర్మానించగలరని ఇందుమూలంగా తెలియజేయటమైనది.

వాయిదాతేది : 09-08-2024
స్థలం : చిలకలూరిపేట
తేది : 10-7-2024

**ఇట్లు
ఎస్.సుధాకరరెడ్డి,
అడ్వకేట్, చిలకలూరిపేట.
సెల్ : 9490897827.**

### IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE COURT. CHILAKALURIPET
### O.S No: 157/18

బిట్వీన్:

చిట్టిబ్రోలు వెంకట మహేంద్ర రావు ...... Petitioner/Plaintif

Vs

శ్రీ రామ రామారావు(లేట్) మరియు ఇతరులు ... Respondents/Defandant

**Respondents:-**

**R3)** శ్రీరామ్ రత్నసాయి (age 23 సం॥) S/o రామారావు, R/o డోర్ నెం.21-110, మద్ది మల్లయ్య వీధి, చిలకలూరిపేట పట్టణం & మండలం, పల్నాడు జిల్లా, A.P

**R5)** శ్రీరామ జయేంద్ర కృష్ణ (age 30 సం॥) S/o రామారావు (లేట్) ప్రైవేట్ ఉద్యోగం.

**R6)** శ్రీరామ విజయ్ చంద్ర (age 27 సం॥) S/o రామారావు(లేట్) వ్యాపారం, R/o Flot No: 505,తపస్వి రెసిడెన్సీ, బరంపేట, నరసరావుపేట పట్టణం & మండలం, పల్నాడు జిల్లా, A.P

పైన తెలిపిన ఓ.ఎస్ నెం. 157/18 నందు నేను పిటిషన్ దాఖలు చేసి ఉన్నాను. సదరు పిటిషన్ నందు శ్రీయుత కోర్టు వారి ద్వారా R3, R5, R6 లకు శ్రీయుత కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు సమన్లు జారీ చేసినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పేపర్ పబ్లికేషన్ ద్వారా సబ్యూట్ సర్వీస్ ద్వారా మీకు తెలియపరచడమైనది ఏమనగా పైన తెలిపిన ఓ.ఎస్ నెం.157/18 నందు 31-07-2024వ తేదీన వాయిదా అయి ఉన్నది. సదరు వాయిదా రోజున మీరు గాని మీ తరపు న్యాయవాది ద్వారా కానీ పై కోర్టు వారి ఎదుట ఉదయం 10:30కు హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం

**వాయిదా ది. 31-07-2024**

**ఇట్లు.
వై.శ్రీనివాసరావు,
పిటిషనర్ తరపు న్యాయవాది,
చిలకలూరిపేట, పల్నాడు జిల్లా.
సెల్ నెం : 8328413724.**

### COURT NOTICE
### మహారాజశ్రీ మంగళగిరి సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్)వారి కోర్టులో
### I.A.No:804 / 2019 & I.A.No: 805 / 2019, I.A.No:5/2020 & I.A.No:6/2020 in O.S.No: 156/2016

బిట్వీన్:

**దుగ్గింపూడి సావిత్రి, ...పిటీషనరు/వాది**

**మరియు**

**దేవరపల్లి సామ్రాజ్యం మరియు వగైరాలు ...రెస్పాండెంట్లు/ ప్రతివాదులు**

**టు,**

**R-1/D-1:** దేవరపల్లి సామ్రాజ్యం, భర్త.నారప రెడ్డి, సుబ్బా రెడ్డి నగర్, మిర్చి యార్డు దగ్గర, గుంటూరు.

**R-4/D-4:**కల్లం వీరా రెడ్డి, తండ్రి.చెన్నా రెడ్డి,నివాసం:18-40-42, లూస్ సెంటర్ రోడ్డు,సంగడిగుంట,గుంటూరు.

**R-6/D-6:**కల్లం రత్తమ్మ,భర్త.అట్ల హనుమంత రెడ్డి, సుబ్బా రెడ్డి నగర్, మిర్చి యార్డు దగ్గర, గుంటూరు.

**R-13/D-13:**గురవా రాధ,భర్త.వెంకటేశ్వర రెడ్డి,ఫిరంగిపురం(గ్రామము మరియు మం.), గుంటూరు జిల్లా.

**R-15/D-15:**అట్ల రత్తమ్మ,భర్త.అట్ల హనుమంతా రెడ్డి,

**R-16/D-16:**అట్ల వెంకటేశ్వర రెడ్డి, తండ్రి. హనుమంతా రెడ్డి, సుబ్బా రెడ్డి నగర్,అంకిరెడ్డి పాలెం,మిర్చియార్డు ప్రక్కన, గుంటూరు, గుంటూరు జిల్లా.

**R-17/D-17:**అట్ల శ్రీనివాస రెడ్డి, తండ్రి. హనుమంతా రెడ్డి,

**R-15 to R-17 are R/o.** సుబ్బా రెడ్డి నగర్,అంకిరెడ్డి పాలెం, మిర్చియార్డు ప్రక్కన,గుంటూరు,గుంటూరు జిల్లా.

పై నెంబరు దావాలోని ఐ.ఏ.804/2019 & 805/2019 పిటీషన్లులలో ఆర్-1, ఆర్-4, ఆర్-6, ఆర్-13 మరియు ఐ.ఏ. నెం.5/2020 & 6/2020 పిటీషన్లలో ఆర్-4, ఆర్-6, ఆర్-13, ఆర్-15,ఆర్-16 & ఆర్-17 రెస్పాండెంట్లు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా నోటీసులు/సమన్లు పంపించినను మీరు తీసుకోనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు సబ్‌స్టిట్యూట్ సర్వీస్ ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరువేయగా, సదరు ఆర్డరు ప్రకారము మీరు **ది:09-08-2024**న **ఉ.గం.10-30ని.**లకు పైతెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కాని, మీ అడ్వకేటు ద్వారా గాని హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలయును. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియపర్చడమైనది. **(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)**

**వాయిదా తేది:09-08-2024.**

**శ్రీమతి యం. చారులత,
పిటీషనరు/వాది తరపు అడ్వకేట్,7/1 అరండల్ పేట,గుంటూరు.**

### మహారాజశ్రీ నరసరావుపేట ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి సీనియర్ డివిజన్ వారి కోర్టులో
### E.P. NO. 05/2023 Dispute No. 59/2019

బిట్వీన్ :

M/s వెంకట తిరుమల చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్ నర్సరావుపేట. ....DHR / Petitioner

Vs

మద్ది శ్రీనివాసరావు మరియు ఇతరులు ....JDRs / Respondents

**JDR-1 :** మద్ది శ్రీనివాసరావు, తండ్రి : వెంకట నరసింహం, వయస్సు 48 సం॥లు, కేరాఫ్ వనమా సాంబశివరావు, డోర్ నెం. 18-9-3, వేణుగోపాల స్వామి గుడి వద్ద, అచ్చంపేట రోడ్డు, సత్తెనపల్లి, పల్నాడుజిల్లా.

పైన తెలియపరచిన Dispute No. 59/2019 కి సంబంధించి వెంకట తిరుమల చిట్‌ఫండ్ కంపెనీ వారు మీపై నరసరావుపేట ప్రిన్సిపల్ సీనియర్ సివిల్‌జడ్జి సీనియర్ డివిజన్ వారి కోర్టులో ఇ.పి. దాఖలు చేసి యున్నారు. ఇందుకు సంబంధించి మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు జారీ చేసినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున వలన పై నెంబరు E.P. NO. 05/2023లో మీకు Under Section 21, Rule 54 CPC ప్రకారం నోటీసులు జారీ కాగలందులకు గాను ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయవలసినదిగా కోర్టువారు ఆర్డరు వేసినారు. కావున మీకు 05-08-2024వ తేదీన ఉదయం 10-30 గం.లకు నరసరావుపేట ప్రిన్సిపల్ సీనియర్ సివిల్‌జడ్జి, సీనియర్ డివిజన్ వారి కోర్టులో హాజరయి మీకు గల ఆక్షేపణలు స్వయంగా గానీ, లేక మీ తరపు న్యాయవాది ద్వారా తెలియజేసు కొనగలరు. లేనియెడల మీకు వ్యతిరేకంగా తీర్మానించబడునని తెలియజేయడమైనది.

**వాయిదాతేది : 05-08-2024**

**ఇట్లు
ముత్తవరపు వెంకటేశ్వర్లు చౌదరి,
డిహెచ్‌ఆర్ / పిటీషనర్ తరపు న్యాయవాది.
నరసరావుపేట, పల్నాడుజిల్లా.**

### మహారాజశ్రీ నరసరావుపేట ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి సీనియర్ డివిజన్ వారి కోర్టులో
### E.P. NO. 12/2023 Dispute No. 13/2016

బిట్వీన్ :

M/s వెంకట తిరుమల చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్ నర్సరావుపేట. ....DHR / Petitioner

Vs

షేక్ మహబూబ్ బాషా మరియు ఇతరులు ....JDRs / Respondents

**JDR-2 :** షేక్ ఖాజావలి, తండ్రి : దాదాసాహెబ్, వయస్సు 42 సం॥లు, ఫ్లాట్ నెం. 402, మున్నా టవర్స్, నాగూర్‌వలి థియేటర్ వెనుక, పనసతోట, నరసరావుపేట, పల్నాడుజిల్లా.

**JDR-3 :** షేక్ మొహమ్మద్ ఖాసిం ఖాదర్ బాషా, తండ్రి : ఫజుల్లా అలియాస్ బాషా, వయస్సు 33 సం॥లు, కేరాఫ్ న్యూ బాబు జ్యూయలర్స్, గీతా మందిరం వద్ద, నరసరావుపేట, పల్నాడుజిల్లా.

పైన తెలియపరచిన Dispute No. 13/2016 కి సంబంధించి వెంకట తిరుమల చిట్‌ఫండ్ కంపెనీ వారు మీపై నరసరావుపేట ప్రిన్సిపల్ సీనియర్ సివిల్‌జడ్జి సీనియర్ డివిజన్ వారి కోర్టులో ఇ.పి. దాఖలు చేసియున్నారు. ఇందుకు సంబంధించి మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు జారీ చేసినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున వలన పై నెంబరు E.P. NO. 12/2023లో మీకు Under Section 21, Rule 37 CPC ప్రకారం నోటీసులు జారీ కాగలందులకు గాను ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయవలసినదిగా కోర్టువారు ఆర్డరు వేసినారు. కావున మీకు 05-08-2024వ తేదీన ఉదయం 10-30 గం.లకు నరసరావుపేట ప్రిన్సిపల్ సీనియర్ సివిల్‌జడ్జి, సీనియర్ డివిజన్ వారి కోర్టులో హాజరయి మీకు గల ఆక్షేపణలు స్వయంగా గానీ, లేక మీ తరపు న్యాయవాది ద్వారా తెలియజేసు కొనగలరు. లేనియెడల మీకు వ్యతిరేకంగా తీర్మానించబడునని తెలియజేయడమైనది.

**వాయిదాతేది : 05-08-2024**

**ఇట్లు
ముత్తవరపు వెంకటేశ్వర్లు చౌదరి,
డిహెచ్‌ఆర్ / పిటీషనర్ తరపు న్యాయవాది.
నరసరావుపేట, పల్నాడుజిల్లా.**

# శ్రద్ధ, అంకిత భావంతో పనిచేయాలి

- ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 75 ఫిర్యాదులు
- అర్జీదారుల ఫిర్యాదులకు సకాలంలో పరిష్కరించండి
- కలెక్టర్ పి.అరుణ్‌బాబు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉన్న సమస్యలను అధిగమించి, ప్రగతిని సాధించాలని అధికారులకు జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు దిశా నిర్దేశం చేశారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కలెక్టర్ తో పాటు జిల్లా రెవిన్యూ అధికారి, డిఆర్డిఏ పిడి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అరుణ్‌బాబు మాట్లాడుతూ శ్రద్ధ, అంకిత భావంతో పనిచేసి జిల్లాను ఉన్నత స్థానంలో నిలపాలని అన్నారు. ఎటువంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. జిల్లాలో ఎటువంటి బాధాకర సంఘటనలు జరగకుండా కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకుని పనులు చేపట్టాలని చెప్పారు. జిల్లాలోని మండలాల ప్రత్యేక అధికారులు వారానికి ఒక్కరోజు సచివాలయాలు, పాఠశాలలు, హాస్టల్లో, రైతు సేవా కేంద్రాలు, ప్రభుత్వాసుపత్రులు తనిఖీలు చేసి, సమస్యలు గుర్తించి వాటిని పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఆయాశాఖలకు సంబంధించిన అంశాలపై సమీక్షించుకోవాలని, ఆయా హెచ్ఒడిలు, పిజిఆర్ఎస్‌లో చూడనీ అన్ని కేసులను క్లియర్ చేయాలని, ఆయా శాఖలలో కింద స్థాయి సిబ్బందితో సమన్వయంతో పనిచేసుకొని శాఖపై, ప్రతి అంశంపై అవగాహన కలిగి ఉండి ముందుకు సాగాలని అధికారులకు చెప్పారు.

### పాలాలను వైసిపి నాయకులు ఆక్రమించారు

బెల్లంకొండ మండలం మాచాయపాలెం గ్రామం చుట్టుబండ ఏరియాలోని 26 ఎకరాల అటవీ భూము లను 26 కుటుంబాలు బాగు చేసుకుని కొన్నేళ్లుగా జీవనం సాగిస్తున్నామని ముడావత్ శ్రీను నాయక్, చిన్న జగురు నాయక్ చెప్పారు. అయితే, గత రెండేళ్ల నుండి బెల్లంకొండ మండలం వైసిపి మండల నాయకులు చిన్నపరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, కన్వీనర్ చింతారెడ్డి సాయి రెడ్డిలు బినామీలుగా ఉండి కందిపాడు చంద్రాజు పాలెంలో ఎరుకుల కులానికి చెందిన కొందరి ద్వారా ఆక్రమించారని ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని వారు కోరారు.

### కొనుగోలు చేసిన భూమిపై బంధువుల దౌర్జన్యం

తన భూమిపై కన్నేసిన తన పెదనాన్న భీమ్లా నాయక్ కుమారులు రామావత్ కృష్ణ నాయక్, నాగేశ్వరావు నాయక్, వెంకటేష్ నాయక్, నాగ నాయక్‌లు ఒక ఏడాది నుండి తనని భూమిలోకి వెళ్ళనీయకుండా దౌర్జన్యం చేస్తున్నారని కారంపూడి తండాకు చెందిన హనుమాన్ నాయక్ ఫిర్యాదు చేశారు. తన పెదనాన్న కు చెందిన 8.50 సెంట్ల భూమిని షేక్ జాన్ అహ్మద్ అనే వ్యక్తి కొనుగోలు చేశాడని, 2011లో అతని దగ్గర నుంచి తాను కొనుగోలు చేసి, సాగు చేస్తూ జీవనం సాగిస్తున్నానని తెలిపారు. తనకు న్యాయం చేయాలని కోరారు.

### ఉపాధి హామీ కూలి డబ్బులు ఇప్పించండి

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గ్రామంలో ఎస్సీ కాలనీకి చెందిన 100 మందికి పైగా రెండు నెలల నుండి వేతనాలు రాక ఇబ్బంది పడుతున్నామని దీనిపై సంబంధిత అధికారులు అడిగినప్పటికీ సమాధానం దాటవేస్తున్నారని తమకు న్యాయం చేయా లని కోరుతూ అచ్చంపేట మండలం వేల్పూరుకి చెందిన పలువురు కూలీలు ఫిర్యాదు చేశారు.

### పారిశుధ్య పనుల డబ్బు చెల్లించాలని కాంట్రాక్టర్ వినతి

ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ కేంద్రం వద్ద 4 రోజుల పాటు 25 మంది కూలీలచే పారిశుధ్య పనుల నిర్వహణకి సంబంధించి రూ 1.25 లక్షలకు టెండర్ దక్కించుకొని పనులు నిర్వహించానని, త్వరితగతిన నిధులు మంజూరు చేసి తనను ఆదుకోవాలని కాంట్రాక్టర్ కుంచాల వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేశారు.దీనికి సంబంధించి మున్సిపల్ అధికారులు డబ్బులు చెల్లించాల్సి ఉండగా, ఎన్నికల నిధులకు సంబంధించి కలెక్టరేట్ నుండి ఇవ్వాల్సి ఉందని మున్సిపల్ అధికారులు చెబుతున్నారని తెలిపారు

### పించను మంజూరు చేసి ఆదుకోండి

తనకు సామాజిక పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని గ్రామ సచి వాలయం చుట్టూ, రాజకీయ నాయ కులు చుట్టు కాళ్లు అరిగేలా తిరిగినా ప్రయోజనం లేదని అచ్చంపేట మండలం ఓర్వకల్లుకి చెందిన పూరే వెంకాయమ్మ తెలిపారు.అనారోగ్యంతో ఏ పని చేయలేని పరిస్థితిలో ఉన్నానని, 11 నెలల క్రితం తన భర్త మృతి చెందాడని, త్వరితగతిన తనకు పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు.

### చెరువు సొసైటీ ఎన్నికలు నిర్వహించండి

60 మంది సభ్యులుగా ఉన్న చేపల చెరువు సొసైటీకి సంబంధించి ఎన్నికల నిర్వహించాలని మండల కేంద్రం ఈపూరుకు చెందిన సభ్యులు ఆత్మకూరు వెంకటేశ్వర్లు, గంటా ఎలమంద, ముద్దా పెదకోటయ్య, గంజనబోయిన రామకష్ణ తదితరులు స్పందనలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. సభ్యులలో అధిక సంఖ్యలో టిడిపికి చెందినవారు ఉన్నారన్న నెపంతో మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఎన్నికలు జరగకుండా నిలుపుదల చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సొసైటీ ఎన్నికలు నిర్వహించడం ద్వారా మత్స్యకారులకు ఉపాధి అవకాశం ఉంటుందన్నారు.

### వ్యవసాయ భూమిపై సమీప బంధువులు కన్ను

తాత తదనంతరం తనకు రెండు ఎకరాల వ్యవసాయ భూమిని ఎటువంటి సంబంధం లేని సమీప బంధువులు కాజేయాలని చూస్తు న్నారని దుర్గి మండలం ఓబులేశునిపల్లికి చెందిన మిర్యాల అచ్చయ్య ఫిర్యాదు చేశారు. లంచాలు ఇచ్చి అక్రమంగా పాస్‌బుక్ , డాక్యు మెంట్స్ పుట్టించారని ఆరోపించారు.ఈ విషయమై రెవెన్యూ అధికారులను నిలదీస్తే వారు సమాధానం చెప్పడం లేదని, తనకు తగిన న్యాయం చేయాలని కోరారు.

### ఉద్యోగి లైంగిక వేధింపులపై ఫిర్యాదు

పల్నాడు జిల్లా కలెక్టర్ బంగ్లాలో కొన్ని నెలలుగా తాను అక్కడే విధులు నిర్వహిస్తున్నానని, కొన్ని నెలల క్రితం బంగ్లా ఇంఛార్జిగా అక్కడికి వచ్చిన సిసి జానీబాషా తమపై కొన్ని రోజులుగా లైంగిక వేధింపులకు పాల్పడుతున్నాడని రావిపాడుకి చెందిన ఓ దళిత మహిళ కలెక్టరేట్ లో జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసింది. అనంతరం కలెక్టర్‌కు ఫిర్యాదు చేసంది. కలెక్టర్ కార్యాలయం ముందు దళిత మహిళా పాత్రికేయులతో ఆమె మాట్లాడుతూ అప్పటి జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ ఉన్న సమయం లో బంగ్లా లో పని చేసేందుకు తమను తీసుకున్నట్లు చెప్పారు. పని పేరుతో తాకడం, రాత్రి సమయాల్లో ఎక్కువగా ఉంచడం వంట పనులు చేస్తున్నారని మానసికంగా అనేక ఇబ్బందులకు గురి చేశాడని ఆమె వాపోయింది. తాను చెప్పిన మాటకు ఒప్పుకోలేదని ఒక నెల వేతనం కూడా నిలిపి వేశారని తెలిపింది. ఈ విషయాన్ని జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళితే అప్పుడు వేతనం వచ్చింది కానీ, లైంగిక వేధింపులు మాత్రం కట్టడి చేయలేకపోయారని తెలిపింది. కొన్ని క్రితం బంగ్లాలో జానీ బాషా లైంగిక వేధింపులకు సంబంధించి డిఆర్ఒకు ఫిర్యాదు చేస్తే, రాత పూర్వకంగా రాసి ఇవ్వాలని ఆయన చెప్పడంతో ఆవిధంగా చేసినట్లు తెలిపారు. డిఆర్ఓ కూడా పట్టించుకోక పోగా లోపలికి పిలిచి తమనే మందలించారని ఆవేదన వ్యక్తం చేశారు.

## ఎస్పీకి ఫిర్యాదులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదులను జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు స్వీకరించారు. ప్రజల నుండి కుటుంబ, ఆర్థిక, ఆస్తి తగాదాలు, ఉద్యోగం ఇప్పిస్తామని మోసం చేసినట్లు, అగ్రికల్చరల్ అసిస్టెంట్ లోన్ ఇప్పిస్తానని డబ్బులు తీసుకొని మోసం చేసినట్లు, మొదలగు ఆయా సమ స్యలకు సంబంధించి ఫిర్యాదులు అందాయి.

**ఇల్లు అమ్మిన వ్యక్తి ఖాళీ చేయడం లేదు**

కృష్ణా జిల్లా నందిగామకు చెందిన వైసిపి నాయకులు అచ్చి నరసింహారావు వద్ద 2019 లో రూ.17.50 లక్షలకు ఇంటిని కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ పొందానని కొన్ని నెలలో ఖాళీ చేస్తానని చెప్పి ఇళ్ళు ఖాళీ చేయకుండా ఇబ్బంది పెడుతున్నారని గురజాల మండలం పులిపాడు గ్రామానికి చెందిన యాగంటి వెంకటేశ్వరరావు జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ ఫిర్యాదు చేశారు. ఇదేమని ప్రశ్నిస్తే దౌర్జన్యం చేశాడని , తనకు న్యాయం చేయాలని కోరారు.

**అగ్రికల్చర్ అసిస్టెంట్ మోసంపై రైతుల ఫిర్యాదు**

నరసరావుపేట మండలం, గోనెపూడి గ్రామ సచివాలయంలో పని చేస్తున్న అగ్రికల్చర్ అసిస్టెంట్ పండాల అనీల్ రాయితీ రుణాలు రాయితీపై వ్యవసాయ పనిముట్లు ఇప్పిస్తానని చెప్పపలువురు రైతుల వద్ద అరవై ఏడు లక్షలు తీసుకొని మోసం చేశాడని దీనిపై ఎప్పటికీ అనేకమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ న్యాయం జరగలేదని గ్రామానికి చెందిన సుంకర రామయ్యతో పాటు పలువురు రైతులు న్యాయం చేయాలని ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు పల్నాడు జిల్లా ఆర్య వైశ్య సంఘం వారి సహకారంతో భోజన సదుపాయాలు ఏర్పాటు చేశారు. ఆహార పంపిణీ కేంద్రాన్ని ఎస్పీ ప్రారంభించి, అర్జీదారులకు ఆహారం వడ్డించారు. సమస్యలు పరిష్కరించుకునేందుకు వచ్చిన ప్రజలకు వారి ఫిర్యాదులను రాసిపెట్టడంలో పోలీస్ సిబ్బంది సహాయసహకారాలు అందించారు.

## ప్రైవేటు వ్యక్తుల పేరుతో ప్రభుత్వ భూములు

ప్రజాశక్తి-ఈపూరు

తహశీల్దార్ కు ఫిర్యాదు పత్రం అందజేస్తున్న గ్రామస్తులు

బొమ్మరాజుపల్లి గ్రామ రెవిన్యూ పరిధిలో సర్వేనెంబర్ మూడులో ప్రభుత్వ భూమి 52.54 ఎకరాలు ఉంది.అయితే ఈ భూమిని ప్రైవేటు వ్యక్తుల పేరుతో రెవిన్యూ అధికారులు ఆన్ లైన్ లో నమోదు చేశారని బొమ్మరాజుపల్లి గ్రామస్తులు, తహసీల్దార్ దిలీప్ కుమార్‌కు ఫిర్యాదు చేశారు. గ్రామస్తులు మాట్లాడుతూ సర్వే నెంబర్ 3 లో ఉన్న ప్రభుత్వ భూమిని 3-డి2 గా సబ్ డివిజన్ చేసి 52.54 ఎకరాలను ప్రైవేటు వ్యక్తుల పేరుతో అడంగల్, వన్ బి ఇచ్చారన్నారు.ప్రైవేటు వ్యక్తుల బారి నుండి ప్రభుత్వ భూమిని కాపాడాలని వారు కోరారు. వీఆర్వో, రెవిన్యూ ఇన్ స్పెక్టర్ ద్వారా విచారణ జరుపుతామని గ్రామస్తులకు తహశీల్దార్ తెలిపారు.

## సమస్య పరిష్కారమయ్యే వరకూ పోరాడతాం

### దొడ్లేరు గోల్డ్ లోన్ బాధిత రైతుల సంఘం

ప్రజాశక్తి-క్రోసూరు

గత సంవత్సరం దొడ్లేరు సి జి జి బి బ్యాంకు నందు అప్రైజర్ నాగార్జున దొంగిలించడం వలన నష్టపోయిన బాధిత రైతులందరికీ తిరిగి నష్టపరిహారాన్ని ఇచ్చే వరకు పోరాడుతామని దొడ్లేరు గోల్డ్ లోన్ బాధిత రైతుల కమిటీ స్పష్టం చేసింది. ఈ సందర్భంగా క్రోసూరులోని లో ఆమంచి విజ్ఞాన కేంద్రం (ఎవికె భవన్)లో సోమవారం దొడ్లేరు గోల్డ్ బాధిత రైతుల కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. కమిటీ బాధ్యులు తిమ్మిశెట్టి హనుమంతరావు మాట్లాడుతూ బ్యాంకులో గోల్డ్ లోను పరిష్కారం కావలసిన రైతులందరు గత సంవత్సర కాలం నుండి బ్యాంకు చుట్టూ తిరుగుతూనే ఉన్నారని అన్నారు. కొంతమంది రైతుల సమస్య పరిష్కారమైనప్పటికీ, మిగిలిపోయిన రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. గత రెండు నెలల నుండి మరి కొంతమంది ఖాతాదారుల సమస్య పరిష్కారానికి లిస్టు తయారు చేసి పరిష్కారానికి కషి చేస్తున్నామని , పై స్థాయిలో నిర్ణయం తీసుకోవడంలో ఆలస్యమవుతుందని అన్నారు . ఎప్పటికీ పరిష్కారం అవుతుంది అనే విషయంలో దొడ్లేరు బ్యాంకు మేనేజర్ స్పష్టత ఇవ్వకపోవడంతో బ్యాంకు ముందు ఆందోళనకు సిద్ధమవ్వాలని కమిటీ పిలుపునిచ్చినట్లు చెప్పారు.

ఈ విషయమై స్థానిక క్రోసూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ కమిటీ సభ్యులతో మాట్లాడారు. ఒక వారం రోజుల్లో వారి సమస్యపై ఎంక్వయిరీ చేసి, సమస్య పరిష్కరిస్తారని , రైతులకు న్యాయం జరిగేలా చూస్తానని , ఆందోళన విరమించాలని కోరారు. ఈ నేపథ్యంలో దొడ్లేరు గోల్డ్ లోన్ బాధిత రైతుల కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఒక వారం రోజులలో సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పిన అధికారుల సూచన మేరకు ఆందోళన విరమిస్తున్నామని, వారం రోజుల్లో సమస్య పరిష్కారం కాకుంటే రైతులందరినీ ఐక్యం చేసి ఈ ఆందోళనను కొనసాగిస్తామని అన్నారు. కార్యక్రమంలో దొడ్లేరు గోల్డ్ లోన్ బాదిత రైతుల సంఘం కమిటీ సభ్యులు మర్రి రామకృష్ణారెడ్డి , రవుఫ్ , పడాల లక్ష్మీనారాయణ , పెద్దిరెడ్డి ఈశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## కౌల్దార్లందరికీ గుర్తింపు కార్డులివ్వాలి

ప్రజాశక్తి-పెదకూరపాడు

గ్రామ సభలు జరిపి అర్హులందరికీ కౌలు గుర్తింపు కార్డులు ఇవ్వాలని రైతు సంఘం, కౌలు రైతు సంఘం నాయకులు కోరారు.సోమవారం తహశీల్దార్ జీవిగుంట ప్రభాకర్ రావుకి వినతి పత్రం అందించారు. జిల్లా రైతు సంఘం నాయకులు దర్శి శేషారావు మాట్లాడుతూ గ్రామాల్లో గ్రామ సభ నిర్వహించి కౌలుకు పొలము తీసుకొని సాగు చేసే వారందరికీ గుర్తింపు కార్డు ఇవ్వాలని కోరారు. గ్రామ సచివాలయ సిబ్బంది చేత ఇంటింటి సర్వే నిర్వహించి కార్డులు ఇవ్వాలన్నారు. భూస్వామి సంతకం లేకుండానే కార్డు ఇవ్వాలన్నారు. ఈ కార్డుల ద్వారా పంట అమ్ముకోవడానికి ఉపయోగపడుతుందన్నారు. ఎరువులు, విత్తనాలు సబ్సిడీ కోసం వినియోగించుకోవచ్చున్నారు. ప్రభుత్వం అందించే రాయితీలు కౌలు రైతులకు దక్కాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతులు బంకా దాసు, బంకా శ్రీనివాసరావు బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

# ముందే విన్నవించినా విస్మరణ

## కాల్వల్లో పేరుకుపోయిన వ్యర్థాలను పరిశీలించిన రైతు సంఘం

గుర్రపుడెక్కతో నిండిన కాల్వలను చూపుతున్న రైతు సంఘం నాయకులు, రైతులు

ప్రజాశక్తి - చేబ్రోలు

గుర్రపు డెక్కతో నిండిన మండలంలోని శలపాడులోని తుంగభద్ర మేయిన కాల్వను రైతు సంఘం నాయకులు సోమవారం పరిశీలించారు. పక్కనున్న అనంతవరం బ్రిడ్జినీ పరిశీలించగా అక్కడే ఇదే పరిస్థితి నెలకొంది. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.అజయ్‌కుమార్ మాట్లాడుతూ అన్ని కాల్వల్లోని గుర్రపుడెక్క, తూటికాడను తొలగించాలని, కాల్వలను అధునీకరించాలని రైతు సంఘం ఆధ్వర్యంలో ఖరీఫ్ ప్రారంభానికి ముందే కోరామన్నారు. ఈ అంశాలపై జిల్లా కలెక్టర్‌కు రెండుసార్లు వినతిపత్రాలు ఇచ్చామని గుర్తు చేశారు. రూ.కోట్లు కేటాయించామని ప్రభుత్వాలు చెబుతున్నా ఇప్పటి వరకు ఒక్క కాల్వను కూడా శుభ్రం చేయలేదని విమర్శించారు. ఇప్పటికైనా పనులు వెంటనే ప్రారంభించాలని, లేకుంటే అధిక వర్షాలు, తుఫానుతో కాల్వలు దెబ్బతినడంతోపాటు రైతులూ తీవ్రంగా నష్టపోతారని అన్నారు.

**వ్యవసాయ పంపుసెట్లకు మీటర్ల రద్దుపై అసెంబ్లీలో ప్రకటించాలని వినతి**

వ్యవసాయ పంపుసెట్లకు పెట్టిన మీటర్లను పగలగొట్టాలని ఎన్నికల ముందు నారా లోకేష్ ప్రకటించారని, ఇప్పుడు వారి ప్రభుత్వం వచ్చినా మీటర్ల రద్దుపై ప్రకటనేమీ చేయలేదని రైతు సంఘం జిల్లా కార్యదర్శి అజయ్‌కుమార్ అన్నారు. మీటర్లను విరమించుకుంటూ అసెంబ్లీ సమావేశాల్లో ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు శలపాడు సచివాలయంలో అధికారులకు వినతిపత్రం ఇచ్చారు. అన్నదాత సుఖీభవ పథకం కింద పెట్టుబడి సాయంగా రూ.20 వేలను వెంటనే అందజేస్తే రైతులకు సహాయంగా ఉంటుందన్నారు. భూ యజమాని సంతకంతో సంబంధం లేకుండా కౌల్దార్లకు గుర్తింపు కార్డులు, రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమాల్లో నాయకులు ఎన్.నరసింహారావు, కె.వాసుదేవ రావు, ఎం.వేణుగోపాలరావు, ఎన్.సుబ్బారావు, ఎన్.వెంకటేశ్వరరావు, టి.శ్రీనివాస రావు, బి.ఆదినారాయణ, ఎన్.ప్రేమ్‌చంద్, టి.శ్రీను, పాములు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా ఇదే అంశంపై తాడికొండ మండలం లాంలో గ్రామ సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్‌కు రైతు సంఘం నాయకులు సిహెచ్.భాస్కరరావు, ఐ.రామారావు, జె.కోటిరెడ్డి వితనిపత్రం ఇచ్చారు.

## వైసిపి నగర అధ్యక్ష పదవికి గిరి గుడ్ బై

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

వైసిపి గుంటూరు నగర అధ్యక్ష పదవికి, ఆ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి మాజీ ఎమ్మెల్యే మద్దాల గిరిధర్ రాజీనామా చేశారు. వ్యక్తిగత కారణాల వల్ల పదవి నుంచి తప్పుకోవాలని నిర్ణయించుకున్నట్లు వైసిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రాసిన లేఖలో పేర్కొన్నారు. గిరిధర్ 2014లో టిడిపి అభ్యర్థిగా గుంటూరు తూర్పు నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. 2019లో గుంటూరు పశ్చిమ నియోజవర్గం నుంచి టిడిపి అభ్యర్థిగా గెలుపొందారు. అయితే అప్పుడు వైసిపి అధికారంలోకి రావడంతో 9 నెలల తర్వాత ఆయన టిడిపిని వీడి వైసిపిలో చేరారు. అయితే 2024 ఎన్నికల్లో ఆయనకు మళ్లీ పోటీ చేసే అవకాశం వైసిపి అధినేత జగన్ ఇవ్వకుండా పార్టీ నగర అధ్యక్ష పదవిలో నియమించారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గ నుండి చిలకలూరిపేట నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న విడుదల రజనీకి పోటీలో పెట్టారు. ఎన్నికల్లో వైసిపి ఘోర పరాజయంతో గిరిధర్ కూడా ఆ పార్టీకి గుడ్ బై చెప్పారు. ఇప్పుడు టిడిపిలోకి వెళ్లాలా? బిజెపిలో చేరాలా? అని అనుచరులతో చర్చిస్తున్నారు.

## కెఎల్‌యు విద్యార్థినికి ఆర్కిటెక్ట్ అవార్డు

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీలో ఆర్కిటెక్చర్ విభాగంలో చివరి సంవత్సరం చదువుతున్న సుంకర మౌనిక అనే విద్యార్థిని నిర్మాణ శైలిలో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి అవార్డు సాధించినట్లు కెఎల్ స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ విభాగాధిపతి డాక్టర్ ఎ.ప్రియా సోమవారం తెలిపారు. విజయవాడలోని ఎస్ఎస్ కన్వెన్షన్ హాల్లో ది ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆర్కిటెక్ట్స్ ఆంధ్రప్రదేశ్ ఆదివారం నిర్వహించిన రాష్ట్రస్థాయి ఆర్కిటెక్చర్ పోటీల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆయా ఇంజినీరింగ్ కళాశాలలు, విశ్వవిద్యాలయాలకు చెందిన విద్యార్థులు పోటీ పడగా కెఎల్ వర్శిటీ విద్యార్థిని మౌనిక ముంబైలోని కామటిపుర అనే పట్టణాన్ని పునర్నిర్మాణ సమస్యకు సులువైన పరిష్కారం చూపినందుకు అవార్డు లభించింది. అవార్డును ఐఐఎ చైర్మన్ ఆర్కిటెక్ట్ విజయభాస్కర్, కన్వీనర్ ఆర్కిటెక్ట్ క్రాంతికుమార్ అందించారని తెలిపారు. మౌనికను కెఎల్ వర్శిటీ వైస్ చాన్సులర్ డాక్టర్ జి.పార్ధసారథివర్మ, ప్రో విసిలు డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్‌రామ్, డాక్టర్ కె.రాజశేఖరరావు, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, ఆర్కిటెక్చర్ ఉప విభాగాధిపతి బి.కిరణ్‌కుమార్ అభినందించారు.

# ఘనంగా రావినూతల సాంబశివరావు శతజయంతి

## విద్యార్థులకు ప్రతిభా ప్రోత్సాహకాలు, పలువురికి విశిష్ట పురస్కారాల ప్రదానం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

రావినూతల ఫౌండేషన్ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని జెడ్‌పి చైర్‌పర్సన్ కత్తిర హెనీ క్రిస్టినా అన్నారు. అంగలకుదురు జెడ్‌పి పాఠశాలలో రావినూతల సాంబశివరావు శత జయంతి వేడుకలు సోమవారం నిర్వహించగా హెనీక్రిస్టినా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తొలుత మాజీ సర్పంచ్ శాకమూరి నారాయణ ప్రసాద్, ఉపసర్పంచ్ కనకాల నాగభూషణంతో కలసి ఫౌండేషన్ లోగోను ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ 15 ఏళ్లగా ట్రస్ట్ ద్వారా సేవలు అందించడం, ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందించడం అభినందనీయమన్నారు. ఫౌండేషన్ పేరిట వివిధ రంగాలవారికి విశిష్ట పురస్కారాల ప్రదానమూ మంచి విషయమన్నారు. ఆనతరం పాఠశాలలో ప్రతిభ కనబరిచిన 25 మంది విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందించారు. పాఠశాల అధ్యాపకులు లక్ష్మీ అన్నపూర్ణ, అల్లం వెంకటనారాయణను సన్మానించారు. వివిధ రంగాల్లో సేవలందించిన లక్కరాజు సాయి, అయినాల మల్లేశ్వర రావు, వీరవల్లి మురళి, జి.శ్రీనివాస్‌ను విశిష్ట పురస్కారాలతో స్వత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం అనురాధ, జి.సుబ్బారావు, తిమ్మరసు, మహాలక్ష్మి, ఫౌండేషన్ సభ్యులు ఆర్.ప్రకాష్, శివప్రసాద్, రాజేష్ పాల్గొన్నారు.

హెనీక్రిస్టినా ను సత్కరిస్తున్న ఫౌండేషన్ సభ్యులు

## ఇన్‌ఛార్జి వీసీకి పూర్వ విద్యార్థుల సత్కారం

**ప్రజాశక్తి - ఎఎన్‌యు :** ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఇన్‌ఛార్జి వీసీ కె.గంగాధరరావును వర్సిటీ అల్యూమిని అసోసియేషన్ సోమవారం సన్మానించింది. కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘ డైరెక్టర్ జివిఎస్ఆర్ ఆంజనేయులు, కోశాధికారి డాక్టర్ బి.నాగరాజు, స్టాటిస్టిక్స్ రీసెర్చ్ స్కాలర్ నందిని పాల్గొన్నారు.

బ్రోచర్ ఆవిష్కరిస్తున్న వైవి ఆంజనేయులు, తదితరులు

# 2, 3 తేదీల్లో చలపతి ఫార్మసీలో పార్మా ఎక్స్‌పో

ప్రజాశక్తి-గుంటూరు

చలపతి ఫార్మసీ కాలేజీలో వచ్చేనెల 2, 3 తేదీల్లో లాంలోని కళాశాల వేదికగా 17వ ఫార్మసీ విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు చలపతి విద్యా సంస్థల అధినేత వై.వి.ఆంజనేయులు, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నాదెండ్ల రామారావు తెలిపారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం నుండి మోతడకలోని చలపతి విద్యాసంస్థల ప్రాంగణంలో చలపతి కాలేజి ఆఫ్ ఫార్మసీ ప్రారంభించినట్లు తెలిపారు. ప్రస్తుత ఈ ఫార్మా ఎక్స్‌పో రెండు కళాశాలలో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రదర్శన ముఖ్యంగా ఫార్మసీ విద్యపై అవగాహన కల్పిస్తూ, ఫార్మా రంగంలో ఔషధ తయారీ నుండి తీసుకున్న తర్వాత శరీరం నుండి ఎలా బయటకు వెళుతుందో కనుక్కోవటానికి ఉపయోగించే అనేక రకాల నూతన పరికరాలను, వాటి పనితీరును కూడా వివరించటానికి ఉపయోగపడుతుందని చెప్పారు. వ్యాధికారక క్రిములు అభివృద్ధి చెందే విధానం, క్రిముల నిర్మూలనకు అవలంభించే పద్ధతులు, సౌందర్య ఉత్పత్తులు వాటి ఉపయోగాలు, తదితర విషయాలను ప్రదర్శిస్తామన్నారు. ప్రతి ఏటా ప్రతిష్టాత్మకంగా నిర్వహింస్తున్న విద్యా వైజ్ఞానిక ప్రదర్శన 2, 3 తేదీల్లో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకూ ఉంటుందని తెలిపారు.

## మెప్మా ఆర్‌పిల యూనియన్ నగర కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగర మెప్మా ఆర్‌పిల యూనియన్ నూతన నగర కమిటీని ఎన్నుకున్నారు. సోమవారం స్థానిక పాతగుంటూరు సిఐటియు కార్యాలయంలో యూనియన్ విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు డి.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మెప్మా ఆర్‌పిలకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. మూడేళ్ల కాలపరిమితి రద్దు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ప్రభుత్వం మారినప్పుడల్లా స్కీమ్ వర్కర్లను, చిరుద్యోగులను తొలగించటం సరైన పద్ధతి కాదన్నారు. అనంతరం 21 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా కె.శ్రీనివాసరావు, అధ్యక్షులుగా టి.అచ్చమాంబ, ప్రధాన కార్యదర్శిగా బి.వెంకటరమణ, కోశాధికారిగా ఎస్.కె.సైదాబీ ఎన్నికయ్యారు. సమావేశంలో ఎస్.రమాదేవి, అనూష, పూజిత, సీతారావమ్మ, లతాబాయ్ పాల్గొన్నారు.

## మెదడు ఆరోగ్యంపై అవగాహన పెంచుకోవాలి

**లలితా హాస్పిటల్ న్యూరాలజీ విభాగం అధిపతి డాక్టర్ విజయ**

ప్రజాశక్తి-గుంటూరు

మెదడు ఆరోగ్యం కోసం ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు పాటించాలని లలితా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ న్యూరాలజీ హెచ్ఓడి డాక్టర్ పి.విజయ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన జారీ చేశారు. మెదడు, నరాల జబ్బుల గురించి అవగాహన కల్పించేందుకు వరల్డ్ ఫెడరేషన్ ఆఫ్ న్యూరాలజీ ఆధ్వర్యంలో జులై 22న వరల్డ్ బ్రెయిన్‌డే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాల ప్రకారం ప్రతి ముగ్గురిలో ఒకరు వారి జీవిత కాలంలో నరాల సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నారని, వైకల్యానికి నాడీ సంధిత వ్యాధులే ప్రధాన కారణమని తెలిపారు. భారతదేశంలో నరాల సంబంధిత జబ్బులైన స్ట్రోక్ 42.2 శాతం, మైగ్రేన్ 16.3 శాతం, డిమెన్షియా 10.4 శాతం, మెనింజైటిస్ 7.9శాతం, ఎపిలెప్సి 5 శాతం సంభవిస్తున్నాయన్నారు. ఆరోగ్యకరమైన జీవనశైలితో 90 శాతం స్ట్రోక్‌లు, 40 శాతం డిమెన్షియా కేసులు, 25 శాతం ఎపిలెప్సీలు నివారించొచ్చని తెలిపారు. మెదడు ఆరోగ్యంగా ఉండటానికి సమతుల ఆహారం, శారీరక శ్రమ, ఒత్తిడిని తగ్గించుకోవటం, సరిపడిన నిద్ర, సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనటం, ధూమపానం మానేయాలని, మద్యపానం తగ్గించాలని డాక్టర్ విజయ సూచించారు.

## సిపిఎం సీనియర్ నాయకులు నాగిరెడ్డికి పరామర్శ

ప్రజాశక్తి-కొల్లిపర

కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న సిపిఎం సీనియర్ నాయకులు గుదిబండి నాగిరెడ్డిని కొల్లిపరలోని ఆయన నివాసంలో సిపిఎం, ప్రజా సంఘాల నాయకులు సోమవారం పరామర్శించారు. ఆయన కుటుంబ సభ్యులను ఆరోగ్య పరిస్థితిని గురించి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో సిపిఎం సీనియర్ నాయకులు ఎం.శివసాంబిరెడ్డి, జనవిజ్ఞాన వేదిక నాయకులు డాక్టర్ బి.సాంబిరెడ్డి, డాక్టర్ కె.ప్రమీల, రైతుసంఘం నాయకులు ఎం.శివకుమారి, బ్యాంకు ఉద్యోగ సంఘం మాజీ నాయకులు కె.శివనాగిరెడ్డి ఉన్నారు.

## ఎన్‌టిఆర్ విగ్రహ ధ్వంసానికి ఖండన

**ప్రజాశక్తి-మాచర్ల**

నందమూరి తారక రామారావు విగ్రహం ధ్వంసం సంఘటన దుర్మార్గమైన చర్య అని మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు అన్నారు. పాతూరు 24వ వార్డులో పోలేరమ్మ ఆలయం ముందర ఉన్న ఎన్‌టిఆర్ దిమ్మెను పగలగొట్టేందుకు పెద్ద సుత్తితో ధ్వంసం చేసేందుకు ఆదివారం రాత్రి గుర్తు తెలియని దుండుగులు ప్రయత్నం చేశారు. సంఘటన స్థలాన్ని యాగంటి మల్లికార్జునరావు, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు కొమెర దుర్గారావు, బండ్ల శ్రీనివాసరావు తదితరులు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి నాయకుల సంస్కృతి మారలేదన్నారు. ప్రజలు బుద్ధి చెప్పినా మార్పు రాకపోవటం దురదృష్టకరమన్నారు. ఇప్పటికైనా వారు మనుషుల్లా ప్రవర్తించాలని దుయ్యబట్టారు. పోలీసులు విచారించి దుండుగులను పట్టుకోని కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సిఐ బ్రహ్మయ్య సంఘటన స్థలాన్ని సందర్శించి విచారిస్తున్నారు. కార్యక్రమంలో దేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## 'ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసన జగన్'

**ప్రజాశక్తి- క్రోసూరు**

జగన్మోహన్ రెడ్డి కి ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే హక్కు ఉందా అని పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ ప్రశ్నించారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన వ్యక్తుల్లో ఎవరైనా ఉన్నారంటే మొట మొదటి వరుసలో జగనే ఉంటారని అన్నారు. దేవాలయం లాంటి అసెంబ్లీలో తన బూతుల మంత్రులతో గౌరవ సభను కౌరవసభగా మార్చి, సభ్య సమాజం తలదించుకునే లాగా అసెంబ్లీని మార్చిన జగన్ రాజ్యాంగం, విలువలు గురించి మాట్లాడితే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నాయన్నారు. సభా సాంప్రదాయాలు తెలియని నువ్వు, సభలో ఎలా ప్రవర్తించాలో ముందు అది నేర్చుకుని తరువాత ప్రజాస్వామ్యం గురించి మాట్లాడితే బాగుంటుందన్నారు. నిన్నటి వరకు పోలీసు వ్యవస్థను తన చెప్పు చేతుల్లో పెట్టుకొని, నాటి ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తలపై ఇష్టానుసారం కేసులు పెట్టి జైలుకు పంపించిన జగన్, ఈరోజు అదే పోలీసులకి నీతులు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రజాస్వామ్య విలువల గురించి జగన్ దగ్గర నేర్చుకోవాల్సిన కర్మ ఈ రాష్ట్ర ప్రజలకు పట్టలేదని అన్నారు. ప్రజాస్వామ్యం గురించి జగన్ ఎంత తక్కువగా మాట్లాడితే అంత మంచిదని హితవు పలికారు

## హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరం

**ప్రజాశక్తి-అచ్చంపేట**

హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరం మరియు శిక్షార్హులు అంటూ సీనియర్ ప్యానల్ అడ్వకేట్ దివ్వాల శ్రీనివాసరావు అన్నారు సోమవారం సాయంత్రం అచ్చంపేట మండల పరిధిలోని వేల్పూరు గ్రామంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశానుసారం హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరం మరియు శిక్షార్హం, మోటారు వాహనాల సంబంధిత చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు ప్రమాదాలు చోటు చేసుకోకుండా వాహనదారులు ప్రభుత్వ ఆదేశాలు పాటించాలన్నారు ప్రమాదాల అనంతరం కుటుంబాలు ఎదుర్కొనే సమస్యల గురించి వారు వివరించారు. కార్యక్రమంలో అడ్వకేట్ కోట బాబురావు, పారా లీగల్ వాలంటర్, అచ్చంపేట హెడ్ కానిస్టేబుల్ దుర్గారావు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ సమాజం బాధ్యత

**ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్**

పర్యావరణ పరిరక్షణ సమాజ బాధ్యత అని, మొక్కల పెంపకం తోనే మానవ, జీవకోటి మనుగడ ఆధారపడి ఉందని కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ జగ దీష్ గుప్తా అన్నారు. పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా కేంద్రీయ విద్యాలయం పాఠశాల విద్యార్థులు సోమవారం స్కూల్ ఆవరణలో నాలుగు వందల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రకతి సమతుల్యతను దెబ్బతీయకుండా జీవకోటికి అవసరమైన ప్రాణవాయువు అందించే ప్రక్రియలో మొక్కలే కీలకమన్నారు. రాను రాను చెట్ల జాతి అంతరించిపోతున్న పరిస్థితుల్లో విద్యార్థులకు వాటిపై అవగాహన కలిగేందుకు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టినట్లు తెలి పారు. నాటడంతోపాటు ఆ మొక్కలను సంరక్షించే విద్యార్థులదే అన్నారు. కార్యక్రమంలో, కేంద్రీయ విద్యాలయ సిబ్బంది కిరణ్ రెడ్డి,రోహిత్ సౌరభ్, సౌజన్య,ఉమా మహేశ్వరి, ప్రజ్వల, ఉజ్వల, దీప్తి, రమాకాంత్ మిశ్రా,హరి శంకర్ సూర్యవంశీ,బజరంగ్, నికిత, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు ఉన్నారు

కేంద్రీయ విద్యాలయంలో మొక్కలు నాటుతున్న చిత్రం

అచ్చమ్మకుంట తండాలో మొక్కలు నాటుతున్న టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఎం.దారునాయక్

## మొక్కలు నాటి సంరక్షించాలి

**ప్రజాశక్తి-విజయపురిసౌత్**

మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణ బాధ్యత కూడా తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఎం.దారునాయక్ అన్నారు. మాచర్ల మండలం అచ్చమ్మకుంట తండాలో సోమవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా దారునాయక్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, పరిసరాల సుందరీకరణ మొక్కలను నాటి సంరక్షించడం ద్వారానే సాధ్యమవుతుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో చెట్లు నరకడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన ప్రతి హామీని నెంవేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి సత్యనారాయణ, దేవలా నాయక్,లక్ష్మయ్య, భగత్, దుర్గయ్య, రామ్ సింగ్,జీవుల నాయక్,బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు

# పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యానికి భద్రత

**ప్రజాశక్తి-క్రోసూరు**

పరిసరాల పరిశుభ్రత పాటిస్తే దోమల ద్వారా వచ్చే వ్యాధులను పారదోలవచ్చని క్రోసూరు పిహెచ్ సి వైద్యాధికారిని డాక్టర్ సిరి చందన పేర్కొన్నారు. సోమవారం పారుపల్లి గ్రామంలో జరుగుతున్న యాంటీ లార్వెల్ ఆపరేషన్ కార్యక్రమాన్ని ఆమె పర్యవేక్షించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దోమల ద్వారా వచ్చే వ్యాధులు మలేరియా, డెంగీ, చికున్‌గున్యా, మెదడువాపు, బోదకాలు వ్యాధులను పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా ఆయా వ్యాధులను పారదోలవచ్చని చెప్పారు. ఇంటి లోపల, ఇంటి బయట నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, ఫ్రైడే డ్రై డే పాటించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

శుభ్రం చేయడం పై గ్రామస్తులకు అవగాహనా కల్పిస్తున్న ఆశ వర్కర్లు, వైద్యాధికారి సిరి చందన

## పల్నాడు కలెక్టర్‌ను కలిసిన రాయపాటి శ్రీనివాస్

**ప్రజాశక్తి-పల్నాడు జిల్లా**

జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి,నరసరావుపేట నియోజకవర్గం జనసేన ఇంచార్జి సయ్యద్ జిలానీ, ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, మాజీ ఎమ్మెల్సీ రాయపాటి శ్రీనివాస్‌లు సోమవారం పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబుని మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు.



కలెక్టర్ ను సత్కరిస్తున్న రాయపాటి శ్రీనివాస్, సయ్యద్ జిలానీ

అనంతరం సయ్యద్ జిలాని మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో అనేక ప్రజా సమస్యలపై గతంలో జనసేన తరఫున అనేక పోరాటాలు చేసి గత ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామన్నారు. కార్యక్రమంలో జనసేన అధికార ప్రతినిధి షేక్ ఆద్రుఫ్, టిడిపి పల్నాడు జిల్లా అధికార ప్రతినిధి రాపర్ల జగ్గారావు, డాక్టర్ కోడెల శివప్రసాదరావు, స్టేడియం డెవలప్మెంట్ సొసైటీ అడ్వైజర్, స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మాజీ ఇంచార్జ్ సభ్యులు యస్.కె. జిలానీ మాలిక్, ఎం. సోమ శంకర్, రామారావు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయం క్షేత్ర ప్రదర్శన

ప్రకృతి సాగు పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ ప్రతినిధులు

**ప్రజాశక్తి-ఈపూరు**

ప్రకృతి వ్యవసాయం ద్వారా పంటలు సాగు చేస్తే రైతులకు అన్ని విధాల మేలు జరుగుతుందని పల్నాడు జిల్లా ఎన్ఎఫ్ఏ సైదయ్య అన్నారు. ఈపూరు గ్రామంలో రైతు డి ప్రకాష్ రావు ప్రకృతి వ్యవసాయం ద్వారా 30 రకాల విత్తనాలతో సాగుచేసిన పొలాన్ని సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సైదయ్య మాట్లాడుతూ 30 రకాల విత్తనాల పద్ధతి పాటించటం వలన భూమిలో కర్బన శాతం పెరిగి నీటిని నిలుపుకునే శక్తి పెరుగుతుందన్నారు. అనంతరం సాగు చేసే ప్రధాన పంటలకు ఎటువంటి చీడపీడలు ఆశించవన్నారు. భూమికి సుమారు 6 టన్నుల పోషకాలు లభిస్తా యన్నారు. ఈ విధానంలో ఆరోగ్యకరమైన ఆకుకూరలు, కూరగాయలు పండించవచ్చన్నారు. ప్రకతి వ్యవసాయంతో రైతులకు పెట్టుబడి తగ్గి లాభాలు పొందవచ్చన్నారు. కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ లు తిరుపతిరావు, భాస్కరరావు, లక్ష్మానాయక్,నాగరాజు, రైతులు పాల్గొన్నారు.

## తహాశీల్దార్ ప్రభాకర్‌రావు సేవలు ఆదర్శనీయం

**ప్రజాశక్తి -పెదకూరపాడు**

తహాశీల్దార్ ప్రభాకర్‌రావు రెవిన్యూ సిబ్బందికి ఆదర్శమని పులిచింతల డిప్యూటీ కలెక్టర్ శ్రీరాములు అన్నారు. సోమవారం ఆయనకు వీడ్కోలు సభ జరిగింది. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలలో నియమ నిబద్ధతతో పనిచేసి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలో తనవంతు సహ కారాన్ని తహాశీల్దార్ ప్రభాకర్ రావు అందిం చారన్నారు. నిర్మల కృష్ణ మాట్లాడుతూ రైతుల సమస్యలకు తక్షణమే సత్వర పరిష్కారం అందించిన అధికారి ప్రభాకర్ రావు అని కొనియాడారు. ఎన్నికల అనంతరంసాధారణ బదిలీపై బాపట్ల జిల్లా పర్చూరు మండలం వెళ్ళనున్న ప్రభాకర్ రావును రెవెన్యూ సిబ్బంది ఘనంగా సత్క రించారు. కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ విఆర్వోలు వీఆర్ఏలు రెవెన్యూ సిబ్బంది, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

తహాశీల్దార్ ప్రభాకర్‌రావును సన్మానిస్తున్న రెవెన్యూ సిబ్బంది

# స్థానిక వస్తువులతో బోధన, అభ్యసన సామగ్రి

బోధన, అభ్యసన సామగ్రిని పరిశీలిస్తున్న హెచ్ఎం ఖాసిం

**ప్రజాశక్తి-గుంటూరు**

ప్రభుత్వ పాఠశాలల్లో నేటి నుంచి ప్రారంభమైన శిక్షా సప్తాహ్ కార్యక్రమంలో భాగంగా స్థానిక చౌత్రా సెంటర్‌లోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం ఉపాధ్యాయులు బోధన అభ్యసన సామాగ్రిని ప్రదర్శించారు. హెచ్ఎం ఎమ్‌డి.ఖాసిం మాట్లాడుతూ ఉపాధ్యాయులు అందరూ స్థానికంగా దొరికే తక్కువ రేటు మెటీరియల్‌తో తయారు చేసిన బోధన, అభ్యసన సామగ్రి ఎంతో ఆకర్షణీయంగా ఉందన్నారు. విద్యార్థులు అందరూ ఉపాధ్యాయుల పర్యవేక్షణలో బోధన, అభ్యసన సామాగ్రిని తయారు చేయాలని సూచించారు. ప్రభుత్వం చేపట్టిన శిక్షా సప్తాహ్ కార్యక్రమంలోని రోజువారీ కార్యక్రమాలను వారం రోజులపాటు నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి - పొన్నూరు**

పాఠ్యాంశ బోధనకు తోడుగా చక్కని టిఎల్ఎం (టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్) ఉంటే పిల్లల్లో సృజనాత్మకత పెరిగి విద్య పట్ల ఆకర్షితులై మంచి శాస్త్రవేత్తలుగా ఎదుగుతారని పొన్నూరు మండల విద్యాశాఖాధికారి-2 కె.శ్రీనివాసరెడ్డి అన్నారు. మండలంలోని చింతలపూడి మండల పరిషత్ స్పెషల్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో బోధనోపకరణాలను ప్రదర్శించారు. ఇన్‌ఛార్జి హెచ్ఎం కె.శ్రీనివాస రావు, వెంకటేశ్వర్లు, బి.హనుమంత్, ప్రసాద్, సుదీర్‌కుమార్, నిర్మలాదేవి, అప్సరున్నిసా, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

పొన్నూరు మండలం చింతలపూడిలో సామగ్రిని చూపుతున్న ఎంఇఒ, ఉపాధ్యాయులు

## ఉండవల్లిలో జంగిల్ క్లియరెన్స్

**ప్రజాశక్తి-తాడేపల్లి**

సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ నివాసం ఉంటున్న ఉండవల్లిలో చిన్న కాల్వ రోడ్డు, పెద్ద కాల్వ రోడ్డు, కొత్త కాల్వ నుంచి పిడబ్ల్యూడి వర్క్‌షాపు రోడ్డు, నులకపేట నుంచి ఉండవల్లి ఎస్సీ కాలనీ రోడ్డుకు ఇరువైపులా పిచ్చిచెట్లు మొలిచి ప్రజల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. వాహనాలు కూడా కంప చెట్లు అడ్డు వచ్చి అసౌకర్యంగా నడపాల్సిన పరిస్థితి ఏర్పడింది. గత వారం నుంచి ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల పొలాల్లో నుంచి కాలువల నుంచి విష కీటకాలు రోడ్డు మీదకు వచ్చి స్థానికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. రాత్రి వేళల్లో ఆ రోడ్డులో నడక సాగించాలంటే స్థానికులు భయపడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. యుద్ధప్రాతిపదికన చేయాల్సిన ఈ పనులను అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్తే ఆలస్యమవుతుందని భావించిన ఉండవల్లికి చెందిన జొన్నా శ్రీనివాసరావు రంగంలోకి దిగారు. రూ.10 వేలు వెచ్చించి ఈ రోడ్ల వెంబడి జంగిల్ క్లియరెన్స్ పనులను సోమవారం చేయించారు. ఆయనకు స్థానికులు అభినందనలు తెలిపారు.

# రుణాల మంజూరులో అవకతవకలపై విచారణ

**ప్రజాశక్తి - పొన్నూరు**

మున్సిపాల్టీ పరిధిలోని మెప్మా విభాగం ద్వారా డ్వాక్రా గ్రూపు సంఘాల సభ్యులకు మంజూరు చేసిన రుణాల్లో అవకతవకలు జరిగాయని స్థానిక ఆర్పీలు గుంటూరు మెప్మా అధికారులకు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో పట్టణంలోని పలు బ్యాంకుల్లోని డ్వాక్రాలకు సంబంధించిన పత్రాలను అధికారులు సోమవారం తనిఖీ చేశారు. అనంతరం మున్సిపాల్టీలోని మెప్మా విభాగంలో ఆర్పీలు, సిఓలు, మెప్మా సిఎంఎంను, పలు డ్వాక్రా గ్రూపు సభ్యులనుగుంటూరు నుంచి వచ్చిన మెప్మా ఇనిస్టూట్ బిల్డింగ్ (ఐబి) కీర్తి, సీనియర్ అసిస్టెంట్ రాజశేఖర్ విచారణ చేశారు. ఈ నేపథ్యంలో ఉదయం నుండి సాయంత్రం వరకు మున్సిపల్ కార్యాలయ ప్రాంగణం డ్వాక్రా గ్రూపుల సభ్యులతో కిక్కిరిసిపోయింది. అర్బన్ సిఐ భాస్కర్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

వివరాలు సేకరిస్తున్న అధికారులు

## ఇంటర్ విద్యార్థులకూ మధ్యాహ్న భోజనం అమలు చేయాలి : ఎస్ఎఫ్ఐ

**ప్రజాశక్తి-పెదనందిపాడు**

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) పెదనందిపాడు మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ మేరకు స్థానిక తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన సమావేశం నిర్వహించారు. అధ్యక్ష కార్యదర్శులుగా కె.భాగ్యరాజు, జి.అభిలాష్, ఉపాధ్యక్షులుగా సిహెచ్ సందీప్, ఎస్.కె భాషిద్, మహేంద్ర సహాయ కార్యదర్శులుగా అభి, అరవింద్, నితిన్ ఎన్నియ్యారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.కిరణ్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించాలని, పెదనందిపాడులోని విద్యాసంస్థలను అభివృద్ధి చేయాలని కోరారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను ప్రభుత్వం ఉచితంగా అందించడంతోపాటు వారికీ మధ్యాహ్న భోజనం పథకాన్ని అమలు చేయాలన్నారు. ఎయిడెడ్ కళాశాలకు జీవో నెంబర్ 35 రద్దుచేసి ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు, హైస్కూల్స్‌లో విద్యార్థులకు అన్ని సదుపాయాలను కల్పించాలని కోరారు, డిగ్రీ ఆన్‌లైన్ విధానాన్ని రద్దుచేసి ఆఫ్‌లైన్ విధానంలో అడ్మిషన్స్ ప్రక్రియను చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు యశ్వంత్, ఎం.గోపి, వంశీ, ప్రేమ్‌చంద్, మణికుమార్ పాల్గొన్నారు.

ఎన్నికైన నూతన కమిటీతో జిల్లా కార్యదర్శి కిరణ్

ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను సన్మానిస్తున్న పాస్టర్లు

## క్రిస్టియన్ కార్పొరేషన్ ఏర్పాటు ఘనత చంద్రబాబుదే : ఆలపాటి

**ప్రజాశక్తి-తెనాలిరూరల్**

నియోజకవర్గంలోని పాస్టర్లు మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను స్థానిక టిడిపి కార్యాలయంలో సోమవారం సన్మానించారు. రాష్ట్ర ఐ టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి ఎం.విజయ్ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన అభినందన సభలో పాస్టర్లు బ్రదర్ సాల్మన్, యబ్బేజు, జక్రయ తదితరులు ప్రభుత్వపరంగా పాస్టర్లకు కావాల్సిన అవసరాలపై ప్రస్తావించారు. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో క్రిస్టియన్ కార్పొరేషన్‌ను తొలిగా ఏర్పాటు చేసిన ఘనత చంద్రబాబుదేనన్నారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో శ్మాశానాలను అభివృద్ధి చేశామని, చర్చిల నిర్మాణం చేపట్టామని చెప్పారు. పాస్టర్లకు టిడిపి చేయూతగా ఉంటుందని, పాస్టర్లపై వ్యక్తిగత దూషణలు చేసినవారిపై ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆదాము, ప్రవర్ధన్‌వర్మ, బాబూరావు, షద్రక్, షాలేము, శుభాకర్, గాబ్రియేల్ పాల్గొన్నారు.

# నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలి

**ప్రజాశక్తి-గుంటూరు**

భవిష్యత్‌లో నీటి కొరత వల్ల సంభవిస్తున్న పలు ప్రమాదాల నివారణకు, నదీ జలాల నీటి సమర్థ సద్వినియోగానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాల తోడ్పాటుకు ఇంజినీరింగ్ విద్యార్థులు తమ నైపుణ్య ప్రతిభ అందించాలని తెలంగాణ రాష్ట్ర, కొత్తగూడెం విజిలెన్స్ అండ్ క్వాలిటీ కంట్రోల్ వింగ్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, కళాశాల పూర్వ విద్యార్థి టి.శ్రీనివాస్ పేర్కొన్నారు. చౌడవరంలోని ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజీలో 'ఇంజినీరింగ్ ఈక్విటీ అన్వేయిలింగ్ ది టెక్నలాజికల్ మార్వెల్స్ ఆఫ్ మిషన్ భగీరథ-సస్టైనబుల్ డ్రింకింగ్ వాటర్ మేనేజ్‌మెంట్' అంశంపై సెమినార్ సోమవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న టి.శ్రీనివాస్ మాట్లాడుతూ నదీ జలాల ద్వారా సరఫరా అయ్యే నీటిని వివిధ పద్ధతుల్లో నిల్వ చేసే విధానాన్ని, ప్రతి ఇంటికీ తాగునీరు పంట పొలాలకు సాగునీరు అందించే దశల్లో జరిగే వివిధ పద్ధతులను, తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన మిషన్ భగీరథ ప్రాజెక్ట్ నిర్మాణం, నిర్వహణలో జరిగే వివిధ ప్రక్రియలను విద్యార్థులకు వివరించారు. నీటి కొరతను అధిగమించే దిశగా సమర్థవంతమైన నీటి నిర్వహణ వ్యవస్థ ఏర్పాటుకు సివిల్ ఇంజినీరింగ్ విద్యార్థులు వినూత్న రీతిలో రూపకల్పన చేయాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డాక్టర్ జగదీష్ కె.మద్దినేని, కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్ ప్రసంగించారు.

మాట్లాడుతున్న శ్రీనివాస్

## ఘనంగా ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్ పుట్టినరోజు వేడుకలు

**ప్రజాశక్తి - తుళ్లూరు**

ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ పుట్టినరోజు వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. స్థానిక ఎస్సీ కాలనీకి చెందిన డైనమిక్ యూత్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ హాల్ సెంటర్‌లో ఎమ్మెల్యే అభిమానులు కేక్ కట్ చేశారు. తెలుగు యువత మండల అధ్యక్షులు మూల్పురి నరేష్, గ్రామ అధ్యక్షుడు మామిళ్ళపల్లి శివ, పెరికల సునీల్, శివాజీ, పేరం అశోక్, జెట్టి రమేష్, కూచిపూడి నాని, అంకం రోశయ్య, జనసేన నాయకులు జెట్టి నరేష్, చిక్కాల నరసింహారావు, బేతు అంబేద్కర్ పాల్గొన్నారు.

## ఉత్తమ చిత్రంగా 'కొండమ్మ'కు బహుమతి

**ప్రజాశక్తి-తాడేపల్లి**

ప్రముఖ కవి దాశరధి శత జయంతిని పురస్కరించుకుని హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో దాశరధి ఫిలిమ్ సొసైటీ ఇటీవల నిర్వహించిన లఘు చిత్రాల పోటీల్లో ఉండవల్లికి చెందిన త్రినేత్ర ప్రొడక్షన్స్ కొండమ్మ చిత్రం టాప్ 4 ఉత్తమ చిత్రంగా బహుమతి దక్కించుకుంది. ఈ చిత్రంలో ప్రధాన పాత్ర పోషించిన ఇల్లా మాధవ్‌కు షీల్డు, సర్టిఫికెట్ నిర్వాహకులు అందజేశారు. కొండమ్మ చిత్ర కథాంశాన్ని, నటీనటుల నటనను, గాదె నాగభూషణం దర్శకత్వ ప్రతిభను ఈ సందర్భంగా కొనియాడినట్లు త్రినేత్ర ప్రొడక్షన్స్ యూనిట్ తెలిపింది. మేకర్స్ కొండమ్మ టీమ్‌ను ప్రశంసించారు.

## విద్యతోనే పద్మశాలీయుల సమగ్రాభివృద్ధి

**ప్రజాశక్తి-గుంటూరు**

మానవుడికి తనచేతి కళానైపుణ్యంతో వస్త్రాలు అందించి నాగరిక మానవుడిగా తీర్చిదిద్దిన పద్మశాలీలు ఆధునిక యంత్రాలు రావడం వల్ల కులవత్తి కొరగాని నేపథ్యంలో ఉన్నత విద్యావంతులుగా ఎదగడం ద్వారానే సామాజిక, రాజకీయ, ఆర్థిక స్వాతంత్ర్యాలను అందిపుచ్చుకుంటారని గుంటూరు నగర పద్మశాలీయ సంఘం అధ్యక్షులు గుర్రం చిన వీరయ్య అన్నారు. నగర పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో 500 మంది పేదవిద్యార్థులకు ఉపకార వేతనాలు, నోటు పుస్తకాలు, ఇతర విద్య, ఉపకరణాలతోపాటు ఇంటర్మీడియట్, పాలిటెక్నిక్, ఇంజినీరింగ్ విద్యార్థులకు మెరిట్ స్కాలర్‌షిప్‌లను అందించారు. స్థానిక గుజ్జనగుండ్ల సెంటర్‌లోని ప్రగడ కోటయ్య చేనేత భవన్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమానికి అధ్యక్షత వహించిన నగర అధ్యక్షులు చిన వీరయ్య మాట్లాడుతూ 22 ఏళ్లుగా దాతల సహకారంతో పద్మశాలి విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా గోలి ద్రాక్షాయమ్మ ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 10 మందికి రూ.2 వేలు చొప్పున స్కాలర్‌షిప్‌లు అందజేశారు. కార్యక్రమంలో రైల్వే సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ జి.సూర్యనారాయణ, డాక్టర్ పులిపాటి కోటేశ్వరరావు, డాక్టర్ అందే వెంకటేశ్వరరావు, విద్యావేత్త మురుగుడు శ్రీహరి, ఆకురాతి అమర్నాథ్, ఆర్.పరమేశ్వరరావు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

## 26, 27 తేదీల్లో ఎస్ఎఫ్ఐ జిల్లా ప్లీనం

ప్రజాశక్తి-గుంటూరు

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా ప్లీనరీ సమావేశాలు ఈనెల 26, 27 తేదీల్లో గుంటూరు నగరంలోని సంఘం జిల్లా కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.కిరణ్ తెలిపారు ఈ మేరకు పోస్టర్లను స్థానిక బ్రాడీపేటలోని కార్యాలయంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ విద్యారంగంలో నెలకొన్న సమస్యలపై చర్చించి, భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకునేందుకు సమావేశాల్లో చర్చించనున్నట్లు చెప్పారు. జిల్లాలో రాజధాని ప్రాంతంలో భూములు సేకరణ సమయంలో అక్కడ విద్యాసంస్థల్లో 10 శాతం సీట్లు రాజధాని ప్రాంత విద్యార్థులకు కేటాయిస్తామనే హామీని అమలు చేయాలని, జీవో 77ను వెంటనే రద్దు చేయాలని కోరారు. జిల్లాలో హాస్టల్స్‌లో చేరే విద్యార్థుల సంఖ్య వేలల్లో ఉంటున్నా సరిపడా హాస్టల్స్ లేవన్నారు. గుంటూరు నగరంలో హాస్టల్స్‌ను పెంచాలని డిమాండ్ చేశారు. హాస్టల్ మెస్ చార్జీలు పెంచాలని, పెండింగ్‌లో ఉన్న మెస్ ఛార్జీలను వెంటనే విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎస్.కె.సమీర్, ఉపాధ్యక్షులు సుచరిత, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు యశ్వంత్, భగత్‌సింగ్, భరత్ పాల్గొన్నారు.

## శిక్షణంటూ బడికి దూరం చేయొద్దు : యుటిఎఫ్

ప్రజాశక్తి-గుంటూరు

రకరకాల శిక్షణల పేరుతో విద్యా సంవత్సరం ప్రారంభంలోనే ఉపాధ్యాయులను బోధనకు దూరం చేయటం సరికాదని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.ఆదిలక్ష్మి, ఎం.కళాధర్ అన్నారు. సోమవారం బ్రాడీపేటలోని సంఘ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ పిల్లలు ప్రైవేటు బాట పడుతున్న తరుణంలో ప్రభుత్వ విద్యను, బడిని బలోపేతం చేయాల్సిన ప్రభుత్వం రకరకాల శిక్షణల పేరుతో ఉపాధ్యాయులను బడికి దూరం చేస్తుందని విమర్శించారు. జూన్ 14 నుండి 16 వరకూ ఓపెన్ స్కూల్ స్పాట్ వాల్యుయేషన్, జులై 4న డెట్టాల్ స్వస్త ఇండియా పేరుతో శిక్షణ, ఇప్పుడు జులై 18 నుండి 27 వరకూ టీచింగ్ టూల్ ట్రైనింగ్ నిర్వహిస్తూ మరోవైపు ఇంగ్లీషు లిటరిసీ పేరుతో మరికొందరికి శిక్షణకు పిలిచారని అన్నారు. జూన్ 13 నుండి 90 రోజులపాటు విద్యాప్రవేశ్ కార్యక్రమాలకు షెడ్యూలు ఇచ్చారన్నారు. అసలే ప్రాథమిక పాఠశాలలన్నీ సింగిల్ టీచర్‌తోనో, ఇద్దరితోనో నడుస్తున్నాయని, ఈ శిక్షణలు, ఇతర కార్యక్రమాలతో టీచర్లు బోధనకు దూరం అవుతున్నారని అన్నారు. కావున ఉపాధ్యాయులను బోధనకు పరిమితం చేసి, ప్రభుత్వ బడులు కాపాడాలని కోరారు. సమావేశంలో జిల్లా సహాధ్యక్షులు జి.వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి సిహెచ్.ఆదినారాయణ పాల్గొన్నారు.

నూతనంగా నియమితులైనవారితో ఇన్‌ఛార్జి వీసీ గంగాధర్‌రావు

## వర్సిటీ నూతన రెక్టార్, రిజిస్ట్రార్ నియామకం

### పలు ఇతర పోస్టులకూ కొత్తవారిని నియమించిన ఇన్‌ఛార్జి వీసీ గంగాధర్‌రావు

ప్రజాశక్తి - ఏఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో పాలనపరమైన పోస్టులను ఇన్‌ఛార్జి వీసీ కె.గంగాధర్‌రావు సోమవారం భర్తీ చేశారు. ఈ పదవులన్నీ తదుపరి ఆదేశాలు వచ్చేవరకు ఉంటాయని పేర్కొన్నారు. రెక్టర్‌గా ప్రొఫెసర్ కె.రత్నశీలమణి, రిజిస్ట్రార్‌గా ప్రొఫెసర్ జి.సింహాచలం, దూరవిద్య కేంద్రం డైరెక్టర్‌గా ప్రొఫెసర్ వి.వెంకటేశ్వర్లు, ఐక్యుఎసి కో-ఆర్డినేటర్‌గా డాక్టర్ కృష్ణసత్య, పీజీ పరీక్షల కో-ఆర్డినేటర్‌గా ప్రొఫెసర్ ఎం.సుబ్బారావు, దూరవిద్య కేంద్రం పరీక్షలకు కో-ఆర్డినేటర్‌గా ప్రొఫెసర్ డి.రామచంద్రన్, రీసెర్చ్ సెల్ కో-ఆర్డినేటర్‌గా డాక్టర్ సుధాకర్, సిడిసి డీన్‌గా ప్రొఫెసర్ వి.రవికుమార్, బాబూజగ్జీవన్‌రామ్ చైర్ కో-ఆర్డినేటర్‌గా ప్రొఫెసర్ రత్నాకర్, యుజిసి కో-ఆర్డినేటర్‌గా ప్రొఫెసర్ ఎం.త్రిమూర్తిరావు, దూరవిద్య కేంద్రం స్టడీ సెంటర్ల కో-ఆర్డినేటర్‌గా ప్రొఫెసర్ లింగరాజు నియమితులయ్యారు.

# కలెక్టర్ గ్రీవెన్స్‌కు 215 అర్జీలు

అర్జీదారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లా నలుమూలల నుండి జిల్లా కేంద్రానికి సమస్యల పరిష్కారం కోసం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజలు అందించిన ఫిర్యాదులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని అధికారులను గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కలెక్టర్‌తోపాటు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఎం.గంగరాజు, లక్ష్మీకుమారి, డిఆర్ఓ పి.రోజా, ఆర్డీఓ పి.శ్రీఖర్ తదితరులు ప్రజల నుండి 215 అర్జీలు స్వీకరించారు. జెడ్పీ డిప్యూటి సిఈఓ మోహన్‌రావు, డిఎంహెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి, డిసిఓ వీరాచారి, పంచాయితీ రాజ్ ఎస్ఇ గుర్రం బ్రహ్మయ్య పాల్గొన్నారు.

### పింఛనును పునరుద్ధరించాలని అంధురాలి వినతి

తొలగించిన పింఛన్ తొలగించాలని కోరుతూ గోరంట్లకు చెందిన అంధురాలు నామతోటి మహాలక్ష్మి గ్రీవెన్స్‌లో అర్జీ అందజేసింది. 2021 వరకూ పింఛన్ వచ్చిందని కానీ కరెంటు బిల్లు ఎక్కువగా వచ్చిందనే పేరుతో తొలగించారన్నారు. తన పేరుతో ఎలాంటి కరెంటు మీటర్లు లేవని, తన తండ్రి వచ్చిన కరెంటు బిల్లు సాకుగా చూపి తన పింఛను తొలగించారన్నారు. కావున తనకు పింఛను పునరుద్ధరించాలని కోరారు.

### ప్రకృతి వ్యవసాయ ఉద్యోగులకు పెండింగ్ జీతాలు చెల్లించాలి

ప్రకృతి వ్యవసాయ విభాగంలో పనిచేస్తున్న ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న జీతాలు వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో గ్రీవెన్స్‌లో అర్జీ అందచేశారు. తొలుత వెంకటేశ్వర విజ్ఞాన మందిరం నుండి కలెక్టరేట్ వరకూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపి గ్రీవెన్స్‌లో అర్జీ అందచేశారు. ఈ సందర్భంగా ఎపి సిఎన్ఎఫ్ ఉద్యోగుల సంఘం (సిఐటియు) రాష్ట్ర ప్రధాన క్యాదర్శి వరప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాల్లో 13,500 మంది సిబ్బంది పనిచేస్తున్నారని, గత 16 నెలలుగా వేతనాలు లేక వారి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయన్నారు. గుంటూరు జిల్లాలో 252 మంది పనిచేస్తున్నారని, ఒక్కరికీ కూడా గౌరవ వేతనం అందలేదన్నారు. కానీ సంబంధిత అధికారులను అడుగుతుంటే ఈరోజు, రేపు అంటూ వాయిదా వేస్తున్నారన్నారు. దీంతో కనీస అవసరాలకు కూడా డబ్బులు లేక, అప్పులు చేస్తున్నారన్నారు. పిల్లలను చదివించుకోవటానికి కూడా ఫీజులు కట్టలేని పరిస్థితి నెలకొన్నదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఉద్యోగులకు పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని కోరారు. యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు వై.నేతాజి, అధ్యక్షులు, అధ్యక్షులు ఐ.వెంకటేశ్వర్లు, కార్యదర్శి కె.శ్యామ్‌బాబు, కోశాధికారి ఎవి.పాండురంగారావు, ఉద్యోగులు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న ఇన్‌ఛార్జి కమిషనర్

## జిఎంసి గ్రీవెన్స్‌కు 42 అర్జీలు

ప్రజల నుండి అందే ఫిర్యాదులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని నగరపాలక సంస్థ ఇన్‌ఛార్జి కమిషనర్, ఎస్ఇ శ్యాంసుందర్ అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ హాల్లో ఇన్‌ఛా కమిషనర్ గ్రీవెన్స్ నిర్వహించిన ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో వివిధ విభాగాలకు సంబంధించి 42 అర్జీలు అందాయి. వాటిని ఆయా విబాగాల అధికారులకు అందజేసి పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు సిహెచ్.శ్రీనివాస్, వెంకటలక్ష్మి, సిటిప్లానర్ ప్రదీప్ కుమార్, ఎంహెచ్ఒ మధుసూదన్, మేనేజర్ ఎస్.ఎన్.ప్రసాద్ పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చి సమస్యలు చెబుతున్న బాబూప్రసాద్

## వర్షాలతో నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలి

ప్రజాశక్తి - తెనాలి

భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని, ప్రభుత్వపరంగా వారికి భరోసా కల్పించాలని సిపిఎం తెనాలి ఏరియా కార్యదర్శి కె.బాబూప్రసాద్ డిమాండ్ చేశారు. సోమవారం సబ్ కలెక్టర్‌ను కలిసి రైతుల నష్టాన్ని వివరించడంతోపాటు వినతిపత్రం ఇచ్చారు. వారం రోజులుగా కురిసిన వర్షాలతో తెనాలి పరిసర ప్రాంతాల్లో వరి పంట డిఎస్ఆర్‌సి (డైరెక్ట్ సీడెడ్ రైస్ క్రాప్) నీటిలో మునిగి కుళ్లిపోయిందన్నారు. వేల రూపాయలు పెట్టుబడి పెట్టిన రైతులు దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారని చెప్పారు. డిఎస్ఆర్‌సి అధునాతన వ్యవసాయ విధానమని, 40 శాతం నీటి వాడకం తగ్గు తుందని, 45 శాతం గ్రీన్ హౌస్ గ్యాస్ తగ్గు తుందని, లేబర్ ఖర్చు 50 శాతం తగ్గుతుందని వివరించారు. ఈ తరహా వ్యవసాయాన్ని చేయుటంలో ప్రపంచంలోనే తెనాలి ప్రాంత రైతులు ముందు వరుసలో ఉన్నారన్నారు. వారిని ఆదుకుని ప్రోత్సహించాల్సిన భాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. నాలుగు ప్రభుత్వ శాఖలు సమన్వయం చేసుకుంటూ నష్ట అంచనాలు వేయాలని, నష్టపోయిన ప్రతి రైతునూ గుర్తించాలని కోరారు. భూ యజమాని సంతకంతో నిమిత్తం లేకుండా ప్రతికౌలు రైతుకు గుర్తింపు కార్డు ఇవ్వాలని, రైతులందరికీ నష్ట పరిహారం చెల్లించాలని, నాణ్యమైన విత్తనాలు ఆర్‌బికెల్లో అందుబాటులో ఉంచాలని కోరారు. కాల్వలను ఆధునీకరించి పంటలు ముంపుకు గురికాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సబ్ కలెక్టర్ స్పందిస్తూ ఈ సమస్యలపై దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు షేక్ హుస్సేన్‌వలి పాల్గొన్నారు.

ఇదిలా ఉండగా సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మొత్తం 10 అర్జీలు స్వీకరించినట్లు సబ్ కలెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. వీటిలో ప్రధానంగా రెవెన్యూ, మున్సిపల్, గృహనిర్మాణానికి సంబంధించి రెండేసి అర్జీల చొప్పున, డిఎల్పీవో, సివిల్ సప్లైస్‌కు సంబంధించి ఒక్కో అర్జీ, రైతుల సమస్యలపై సిపిఎం, రైతు సంఘం ప్రతినిధులు అర్జీలు ఇచ్చారని తెలిపారు. వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

## డిప్లమా కోర్సులకు రేపటి నుండి వెబ్ కౌన్సెలింగ్

**ప్రజాశక్తి-తాడికొండ :** ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, అందించే డిప్లొమా కోర్సులకు పదో తరగతి లేదా అందుకు సమానమైన పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థుల నుండి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తుల స్వీకరించినట్లు విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ జి.రామచంద్రరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విశ్వవిద్యాలయ పరిధిలోని వివిధ పాలిటెక్నిక్‌లలో ప్రవేశానికి మొదటి విడత ఆన్‌లైన్ కౌన్సిలింగ్‌లో భాగంగా వెబ్ ఆప్షన్ నమోదు ప్రక్రియ 2బుధవారం నుండి 26వ తేదీ వరకూ మూడ్రోజుల పాటు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటుందని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులందరూ తప్పనిసరిగా ఐచ్చికాలు నమోదు చేయాలని సూచించారు.

## నేడు రాజధానిలో మంత్రి నారాయణ పర్యటన

**ప్రజాశక్తి - తుళ్లూరు :** మంత్రి నారాయణ మంగళవారం రాజధానిలో పర్యటించనున్నారు. ఉదయం 7 గంటల నుంచి 8.30 గంటల వరకు మంత్రి రాజధాని అమరావతిలో పర్యటిస్తారు. రాజధానిలో పలు భవన నిర్మాణాలు, రహదారులను పరిశీలించిన అనంతరం మందడంలో మీడియాతో మాట్లాడతారని మంత్రి కార్యాలయం నుంచి సోమవారం ఒక ప్రకటన వెలువడింది.